






# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 12 | సంచిక : 2 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 21 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## మూసీ ప్రక్షాళన చేసి.. నైట్ మార్కెట్ ను

# అభివృద్ధి చేస్తాం

- 1994 నుండి 2014 వరకు నాటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేశారని వ్యాఖ్య
- హైటెక్ సిటీని కట్టినప్పుడు అవహేళన చేశారని వ్యాఖ్య
- ఇప్పుడు మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారని విమర్శ

- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు బంగారు గుడ్డునిచ్చే బాతు..కానీ నిలబడే జాగ, కుర్చీ ఉండదు: సీఎం రేవంత్
- హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర ఉంది!: రేవంత్ రెడ్డి
- గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ఔటర్ రీజినల్ పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులన్నాయని.. అందులో నిలబడడానికి ప్లేస్ లేదు.. కుర్చోవడానికి కుర్చీ లేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధి అంటున్నా.. దిగ్గజ కంపెనీలున్నాయని గొప్పలు చెబుతున్నాం కానీ..ఇంత వరకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మౌలిక వసతులు లేవని చెప్పారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు శంకుస్థాపన చేసిన సీఎం... సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం వచ్చే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే వాళ్లు డబ్బులు చెల్లించి కూడా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు సీఎం. వేల కోట్ల ఆదాయం ఇచ్చే వాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వస్తే కుర్చోవడానికి కుర్చీలేని పరిస్థితి ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ను 8 నెలల్లో పూర్తి చేయాలని చెప్పారు సీఎం.

**మూసీ ప్రక్షాళన జరగాలి**

హైదరాబాద్ అభివృద్ధి జరగాలంటే మూసీ ప్రక్షాళన జరగాల్సిందేనన్నార సీఎం రేవంత్.. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లే శత్రువులని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి వచ్చే వాళ్లను ప్రజలే అడ్డుకోవాలని సూచించారు రేవంత్. న్యూయార్క్,టోక్యో సింగపూర్ తో హైదరాబాద్ కు పోటీ పడుతుందన్నారు. మూసీ ప్రక్షాళన కొంత మందికి ఇష్టం

వివరాలు 2లో..



## 30 రోజులు కస్టడీలో ఉంటే..

# పీఎం, సీఎంల పదవి రద్దు

- జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కొత్త బిల్లులు
- లోక్‌సభలో మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా
- రాజకీయాల్లో నైతిక విలువలు పెంచడమే లక్ష్యమని స్పష్టీకరణ
- అరెస్టయిన 30 రోజుల్లో బెయిల్ రాకపోతే పదవిలో కొనసాగేందుకు అనర్హులు
- బెయిల్ లభించిన తర్వాతే తిరిగి పదవులు చేపట్టేందుకు అవకాశం
- ఇది ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అంటూ విపక్షాల ఆందోళన
- కేంద్రంపై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం





**హైదరాబాద్ పెన్ పవర్:** జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కేంద్రం కొత్త బిల్లు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లుపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలను పునరుద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక బిల్లు తెచ్చిందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయి జైల్లో ఉన్న వ్యక్తులు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు వంటి ఉన్నత రాజ్యాంగ పదవుల్లో కొనసాగకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. స్పీకర్ అనుమతితో సభ ముందు ఈ బిల్లులను ఉంచినట్లు ఆయన తెలిపారు.

**బిల్లుల్లోని ప్రధాన నిబంధనలు ఇవే: అమిత్ షా**

**1. జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు**

ఏదైనా కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న వ్యక్తి.. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా గానీ, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిగా గానీ తన విధులను నిర్వర్తించలేరు. వారు తమ పదవిలో కొనసాగడాన్ని ఈ బిల్లులు పూర్తిగా నిరోధిస్తాయి.

**2. 30 రోజుల గడువు**

అరెస్టయిన రాజకీయ నాయకుడు 30 రోజుల్లోగా బెయిల్ పొందడంలో విఫలమైతే, 31వ రోజున వారిని పదవి నుంచి తప్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వారిని తొలగించకపోతే, చట్టప్రకారం వారు ఆ పదవిలో

వివరాలు 2లో..

## 2 లక్షల టన్నుల యూరియా ఇచ్చినోళ్లకే మా మద్దతు



- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరికి మద్దతిస్తామంటే.. స్పష్టం చేసిన కేటీఆర్
- 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువచ్చేవారికి మద్దతు అన్న కేటీఆర్
- తెలంగాణలో రెండు నెలలుగా దయనీయ పరిస్థితి ఉందని ఆందోళన
- పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్న కేటీఆర్

వివరాలు 2లో..

## నేడు ఢిల్లీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రయాణం
- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

వివరాలు 2లో..



## కాళేశ్వరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తోన్న గోదావరి... నీట మునిగిన జ్ఞానదీపాలు



- కాళేశ్వరం వద్ద 12.41 మీటర్లకు చేరుకున్న నీటిమట్టం
- కొంతమేర నీట మునిగిన పుష్కర్ ఘాట్ మెట్ల వద్ద జ్ఞానదీపాలు
- పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగా ణలోని కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. కాళేశ్వరం వద్ద నీటి మట్టం 12.41 మీటర్లకు చేరడంతో పుష్కర ఘాట్

వివరాలు 2లో..

## సాదా బైనామాలకు హైకోర్టులో లైన్ క్లియర్... తొమ్మిది లక్షల దరఖాస్తులకు ఊరట..




**హైదరాబాద్ పెన్ పవర్:** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు

వివరాలు 2లో..

## ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదు



- యూరియా కష్టాలపై హరీశ్ రావు మండిపాటు
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు కష్టాలన్న హరీశ్
- యూరియా కష్టాలు ఎప్పుడు తీరుస్తారని సీఎంకు ప్రశ్న

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తుండగా, ఈ అంశం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. యూరియా కోసం రైతులు అధికారుల కాళ్లు పట్టుకునే దుస్థితి రావడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే అన్నదాతలకు ఈ కష్టాలు తప్పడం లేదని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో

వివరాలు 2లో..

# లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ..

# ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లిన సభ!

- లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- సరిహద్దులు దాటి, విదేశాల నుంచి ఆడే మనీ గేమ్‌లపై పూర్తి నిషేధానికి ప్రతిపాదన
- బిల్లు ప్రవేశపెట్టగానే తీవ్ర గందరగోళం సృష్టించిన ప్రతిపక్షాలు
- ప్రతిపక్షాల వైఖరిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి
- యువతను, ఆర్థిక వ్యవస్థను కాపాడటమే బిల్లు ముఖ్య ఉద్దేశం

వివరాలు 2లో..

**హైదరాబాద్ పెన్ పవర్:** లోక్‌సభ బుధవారం తీవ్ర గందరగోళం మధ్య ప్రారంభమైంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుపై రగడ చెలరేగింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు 2025'ను సభలో ప్రవేశపెట్టగానే ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసనలకు దిగారు. వారి ఆందో ళనలతో సభా కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో సభ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.

**ప్రతిపక్షాల తీరుపై మంత్రి రిజిజు ఆగ్రహం**

సభలో ప్రతిపక్షాల తీరుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యుల ప్రవర్తనను



## ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి తీసుకెళ్తోంది



వివరాలు 2లో..

- మంత్రుల తొలగింపు బిల్లుపై రాహుల్ గాంధీ స్పందన
- అరెస్ట్ అయిన మంత్రులను తొలగించే బిల్లుపై తీవ్ర వివాదం
- ఇది రాజకీయ కక్ష సాధింపులకు దారితీస్తుందని ఆందోళన
- పారదర్శకత కోసమేనని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- ప్రస్తుతం పార్లమెంటులో బిల్లుపై కొనసాగుతున్న చర్చలు
- ప్రజాస్వామ్య విలువలకు ఇది గొడ్డలిపెట్టు అన్న ప్రతిపక్షాలు

# మూసీ ప్రక్షాళన చేసి.. నైట్ మార్కెట్ ను అభివృద్ధి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి
లేదన్నారు రేవంత్ . హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు .

**మూసీ ప్రక్షాళన చేసి.. నైట్ మార్కెట్ ను అభివృద్ధి చేస్తాం**

హైదరాబాద్ అభివృద్ధి జరగాలంటే మూసీ ప్రక్షాళన జరగాల్సిందేనన్నార సీఎం రేవంత్.. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లే శత్రువులని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి వచ్చే వాళ్లను ప్రజలే అడ్డుకోవాలని సూచించారు రేవంత్. న్యూయార్క్,టోక్యో సింగపూర్ తో హైదరాబాద్ కు పోటీ పడుతుందన్నారు. మూసీ ప్రక్షాళన కొంత మందికి ఇష్టం లేదన్నారు రేవంత్ . హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు .గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు శంకుస్థాపన చేసిన సీఎం... మూసీ వద్దంటున్నారు..ఫ్యూచర్ సిటీ వద్దంటున్నారు. ఆనాడు కూడా ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టును కొందరు హేళన చేశారు. నాటి సీఎంల ముందు చూపుతోనే ఇవాళ అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలంటే మూసీ ప్రక్షాళన చేయాల్సిందే. ఓల్డ్ సిటీని గోల్డ్ సిటీగా మార్చాలంటే మూసీ ప్రక్షాళన చేయాలి. గంగా,యమునా,సబర్మతిని వాళ్లు ప్రక్షాళన చేసుకోలేదా?. గజం స్థలం దొరకనోళ్లు మూసీ మురికిలో ఇబ్బంది పడుతున్నారు. మూసీని ప్రక్షాళన చేసి నైట్ మార్కెట్ ను అభివృద్ధి చేస్తాం. మూసీ పరివాహక ప్రాంతంలో 24 గంటలు వ్యాపారం జరిగేలా చూస్తాం. మూసీలో 24 గంటలు నీళ్లు ఉండేలా రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తాం . మూసీ రివర్ ఫ్రంట్ ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. ట్రిపుల్ రావాలంటే నగరం విస్తరించాలి. ఎలివేటెడ్ కారిడార్లు,మెట్రోను కనెక్టివిటీ చేస్తాం అని అన్నారు రేవంత్.

## ఎడిటర్ వ్యూ

# ఎవరేమనుకున్నా.. తగ్గేదే లే.. ముందుకు పోవడమే మార్గం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అనుకున్నదే చేస్తారు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కు తగ్గరు. తనకు అనుకూలమైన మీడియా వ్యతిరేకించినా తాను మాత్రం అనుకున్న దారిలోనే ముందుకు వెళతారు. అందులో పీ4 పథకం పై ఆయన ముందుకు వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. ఎవరేమనుకున్నా.. ఎవరేం చెప్పినా తన ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. పేదరిక నిర్మూలన అంటే మొత్తం పేదరికం రూపుమాపడం కాదని, కనీసం వాళ్లు తమ కుటుంబాన్ని పోషించుకునే స్థోమతను కల్పించడమే తన ఉద్దేశ్యమని చెప్పకనే చెప్పుకొచ్చారు. ఇందుకోసం వెనక్కు తగ్గబోమని, పేదవాళ్ల కోసం మనసున్న వాళ్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పదే పదే పిలుపు నిస్తున్నారు.

**పేదల కుటుంబాన్ని...**

గత ఉగాదికి పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అయితే అప్పటి నుంచి పేదల కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులను కూడా ఎంపిక చేసుకుంటూ వెళుతున్నారు. తాను నియోజకవర్గాలను పర్యటించినప్పుడు కనీసం రెండు, మూడు బంగారు కుటుంబాలను గుర్తించే పనిగా పెట్టుకున్నారు చంద్రబాబు నాయుడు. ఇప్పటికే ఈ పథకం కింద దాదాపు పదమూడు లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. అలాగే మార్గదర్శకులుగా ఉండేందుకు దాదాపు 1.40 లక్షల మంది ముందుకు రావడం కూడా పథకం విజయవంతమవుతుందన్న నమ్మకంతో ఉన్నారు. వీరిలో ప్రవాసాంధ్రులతో పాటు పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు.

**సంపద సృష్టించడమంటే...**

సంపద సృష్టించడమంటే పేదల ఇళ్లల్లో వెలుగు నింపడమేనని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పథకం వల్ల కొన్ని కుటుంబాలయినా కూడు, గుడ్డ, నివాసానికి ఇబ్బంది లేకుండా ఉండగలిగితే సగం విజయం సాధించినట్లేనని నమ్ముతున్నారు. ఎంతమందికి అవకాశాలు కల్పించామన్నది కాకుండా వారు జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. దీనివల్ల పేదల కుటుంబాల్లో తొలుత మానసికంగా ధైర్యంవస్తుందని, తర్వాత వారు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవడమే కాకుండా పది మందికి ఉపయోగపడేలా తయారవుతారన్నది చంద్రబాబు ఆలోచన. ఈ మేరకు తన సొంత మీడియాలో విమర్శలు వచ్చినా లెక్క చేయడం లేదు. పీ4 పథకం ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. మరి ఈ పథకం సక్సెస్ అయితే మాత్రం చంద్రబాబు నాలుగో పర్యాయంలో నూతన పథకంతో జనంలోకి వెళ్లినట్లే అనుకోవాల్సి ఉంటుంది.

# ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదు

- మొదటి పేజీ తరువాయి
దర్జాగా బతికిన రైతు.. నేడు కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం ఇలాంటి అవస్థలు పడటం అత్యంత బాధాకరమని హరీశ్ అన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదు అనే వాస్తవాన్ని ఈ పాలకులు ఎప్పుడు గుర్తిస్తారని ఆయన ఆయన ప్రశ్నించారు. రైతుల యూరియా కష్టాలను ఇంకెప్పుడు తీరుస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతులందరికీ సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడు ఢిల్లీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి పయనమవుతారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు చెందిన జాతీయ స్థాయి నేతలు, ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఇండియా కూటమి ఉమ్మడి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు.

# 2 లక్షల టన్నుల యూరియా ఇచ్చినోళ్లకే మా మద్దతు

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తాము ఎవరికి మద్దతు ఇస్తామో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 9 లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తారో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని ఆయన తేల్చి చెప్పారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రెండు నెలలుగా దయనీయమైన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం వల్ల ఇలాంటి పరిస్థితి దాపురించిందని విమర్శించారు.ఎరువుల బస్తాల కోసం రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి రాలేదని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి సమీక్ష చేయలేదని అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖతో ఇతర శాఖలకు సమన్వయం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్వాకం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ఒక రైతు 3 బస్తాల యూరియా తీసుకుంటే నాన్-బెయిలబుల్ కేసు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి 51 సార్లు వెళ్లిన రేవంత్ రెడ్డి ఒక్క బస్తా యూరియా కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

# సాదా బైనామాలకు హైకోర్టులో లైన్ క్లియర్... తొమ్మిది లక్షల దరఖాస్తులకు ఊరట..

- మొదటి పేజీ తరువాయి
ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై ఇవాళ ( ఆగస్టు 20 ) విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది.

ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# కాళేశ్వరం వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న గోదావరి... నీట మునిగిన జ్ఞానదీపాలు

- మొదటి పేజీ తరువాయి
మెట్ల వద్ద ఏర్పాటు చేసిన జ్ఞానదీపాలు కొంతమేరకు నీటిలో మునిగాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.మెదక్ జిల్లాలోని పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం వారం రోజులుగా జలదిగ్బంధంలో ఉంది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు.సింగూరు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో పాటు నక్క వాగు ప్రవాహంతో వనదుర్గ ఆనకట్టకు భారీగా వరద పోటెత్తుతోంది. వనదుర్గ ఆనకట్ట మీదుగా 50,985 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట, గర్భగుడికి ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

### లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ..

# ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లిన సభ!

- మొదటి పేజీ తరువాయి
చూసి పాఠశాల పిల్లలు కూడా ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. "అంతరిక్ష రంగంలో మనం సాధించిన విజయాలపై చర్చించేందుకు కూడా వారు అనుమతించడం లేదు. ప్రజలంతా గమనిస్తున్నారు" అంటూ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

**బిల్లులోని ముఖ్యాంశాలు ఏమిటంటే..?**

ఈ-స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమింగ్‌తో సహా మొత్తం ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చి నియంత్రించేందుకు ఈ బిల్లును రూపొందించారు. దీని కోసం జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా రాష్ట్రాల సరిహద్దులు దాటి లేదా విదేశాల నుంచి నిర్వహించే డబ్బుతో కూడిన ఆన్‌లైన్ గేమ్‌లను పూర్తిగా నిషేధించాలని ఈ బిల్లు లక్ష్యంగా పెట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ వల్ల యువత వ్యసనాలకు బానిస కావడం, మోసాలు, వ్యక్తిగత డేటా ఉల్లంఘనలు వంటి సమస్యలను అరికట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థిక వ్యవస్థ, జాతీయ సార్వభౌమత్వ పరిరక్షణ కూడా ఈ బిల్లు ఉద్దేశాలలో ఒకటి.

### 30 రోజులు కస్టడీలో ఉంటే..

# పీఎం, సీఎంల పదవి రద్దు

- మొదటి పేజీ తరువాయి
కొనసాగే అర్హతను వాటంతట అవే కోల్పోతారు. అయితే, న్యాయ ప్రక్రియ ద్వారా బెయిల్ పొందిన తర్వాత తిరిగి వారిని ఆ పదవుల్లో నియమించేందుకు అవకాశం ఉంటుంది.

**3. నైతిక విలువల పరిరక్షణే లక్ష్యం**

రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, నేతలు అరెస్ట్ అయిన తర్వాత కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేయరని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో కొందరు ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయినా రాజీనామా చేయకుండా జైలు నుంచే ప్రభుత్వాలను నడుపుతున్న దిగ్భ్రాంతికరమైన సంఘటనలు దేశం చూసిందని ఆయన గుర్తుచేశారు. ఈ జాడ్యంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, రాజకీయాల్లో దిగజారుతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.ద ఈ సందర్భంగా, ఒక మంత్రి, ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం సరైనదేనా? అనే విషయాన్ని దేశ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా అన్నారు.

# రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరు

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, ఏ వర్గం కూడా ప్రభుత్వ పనితీరుతో సంతోషంగా లేదని ఆయన విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే విషయంలో తమకు రెండు నాల్కల ధోరణి లేదని బొత్స స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీతో ప్లాంట్ అప్పులు తీర్చిన తర్వాత దాన్ని ప్రైవేటుకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీ పర్యటనల్లో చంద్రబాబు ఈ కీలక అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు.అదేవిధంగా, ప్రభుత్వం ఘనంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాల అమలులో స్పష్టత కొరవడిందని బొత్స విమర్శించారు. సరైన కారణాలు లేకుండా అర్హులైన వితంతువులు, వికలాంగులకు పింఛన్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. 'తల్లికి వందనం' వంటి పథకాల్లోనూ కోతలు పెడుతున్నారని, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి తీసుకెళ్తోంది

క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ అయిన మంత్రులను వెంటనే పదవి నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న బిల్లు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి నెట్టివేస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపులకు అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు.బుధవారం నాడు ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "అరెస్ట్ అయినంత మాత్రాన నేరం రుజువైనట్లు కాదు. కానీ ఈ బిల్లు ద్వారా ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు పాల్పడే ప్రమాదం ఉంది. ఇది న్యాయవ్యవస్థ స్వేచ్ఛను హరించడమే. అధికారం న్యాయాన్ని శాసించే పరిస్థితులు తలెత్తుతాయి" అని హెచ్చరించారు.అయితే, ఈ విమర్శలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటూ, అరెస్ట్ అయిన వ్యక్తి మంత్రి పదవిలో కొనసాగడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ గొంతు నొక్కేందుకే కేంద్రం ఇలాంటి చట్టాలు చేస్తోందని ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం పార్లమెంటులో ఈ బిల్లుపై చర్చ జరుగుతుండగా, రాబోయే రోజుల్లో దీని భవితవ్యం తేలనుంది. ఈ బిల్లు చట్టంగా మారితే, దేశ రాజకీయాల్లో మంత్రుల అధికారాలు, బాధ్యతలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## లబ్బూరు ఏకలవ్య పాఠశాల స్కూల్ యజమాన్యం, ఆ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.



**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 20 :** ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ఏకలవ్య పాఠశాల కనీస సౌకర్యాలు, భవనాలు పూర్తి కాకుండా విద్యార్థులను ఆ పాఠశాలలో తరలించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న స్కూల్ యాజమాన్యం మరియు ఆ సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వారు మాట్లాడుతూ: విద్యార్థుల తల్లిదండ్రులు అనేకమార్లు అధికారులకు ప్రాధేయపడి అసంపూర్తి భవనాలకు విద్యార్థులను తరలించవద్దని చెప్పిన వినకుండా విద్యార్థులను లబ్బరు పాఠశాలకు తరలించడంతో అసంపూర్తి భవనాలు, వర్షాలు పడుతుండడంతో రూముల్లో నీరు కారిపోయి, మరియు నీరు లేక సకాలంలో భోజనాలు పెట్టక, వర్షపు నీరు సేకరించి వంటలు వండాలని, స్కూల్ యాజమాన్యం చెప్పినట్టు అర్ధాకలతో విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సంఘానికి ఫిర్యాదు చేశారని వారు అన్నారు. అసంపూర్తి భవనాలకు విద్యార్థులం తరలించి విద్యార్థులకు ఇబ్బందులు గురిచేస్తున్న, స్కూల్ యాజమాన్యం సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకోవాలని, మరియు ఇక్కడ స్కూల్ విషయాలు బయట చెప్పితే బాగుండదని విద్యార్థులకు భయభ్రాంతుల గురిచేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులైన వికలాంగుల పింఛన్లపై కఠిన చర్యలు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 20) :**అనర్హులైన వికలాంగుల పింఛన్లపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఉదయం మాట్లాడుతూ అర్హత లేకపోయినా ఇప్పటివరకు వికలాంగుల పింఛన్లు పొందిన వారిని గుర్తించడమే కాకుండా, వారికి తప్పుడు సర్టిఫికేట్లు జారీ చేసిన వైద్యులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు లక్షమంది అనర్హులైన వికలాంగులు గుర్తించబడ్డారని వెల్లడించిన ఆయన, ఈ విషయమై రెండునెలల క్రితం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లేఖ రాసినట్టు వివరించారు. నిబంధనల ప్రకారం 40 శాతం పైగా వైకల్యం ఉన్నవారికే పింఛన్లు రావాలని, అంతకంటే తక్కువ ఉన్నవారిని అనర్హులుగా గుర్తించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 4,148 మంది వికలాంగుల పింఛన్లను పునఃపరిశీలించగా, అందులో 120 మందిని ఆరోగ్య పింఛన్లకు ఎంపిక చేసినట్టు, 679 మందిని వృద్ధాప్య పింఛన్లకు మార్చినట్టు తెలిపారు. అలాగే 3,349 మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేయబడ్డాయని వివరించారు. అనర్హులుగా గుర్తించబడిన వారిలో నిజంగా అర్హత కలిగినవారు తాజా వైద్య ధృవపత్రాలు సమర్పించి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. రద్దయిన పింఛన్లపై ప్రభుత్వం నెలకు రూ. 2.94 కోట్లు, ఏటా రూ. 35.28 కోట్లు వెచ్చిస్తోందని స్పీకర్ తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మాత్రమే 742 మందిని అనర్హులుగా గుర్తించగా, వారిలో 8 మందికి ఆరోగ్య పింఛన్లు, 114 మందికి వృద్ధాప్య పింఛన్లు మంజూరయ్యాయని చెప్పారు. మిగతా 670 మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేయబడినట్టు తెలిపారు. వీరందరికీ నెలకు రూ. 40.20 లక్షలు, ఏటా రూ. 4.82 కోట్లు, ఐదేళ్లకు రూ. 124 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లింపులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఈ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని స్పీకర్ వ్యాఖ్యానించారు. అర్హత లేకపోయినా గత ఐదేళ్లుగా ప్రభుత్వ నిధులను వాడుకున్నవారిపై, వారికి సర్టిఫికేట్లు జారీ చేసిన వైద్యులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. అర్హులైన వారు ఈ నెల 15వ తేదీలోపు వైద్య ధృవపత్రాలు సమర్పించాలని కూడా ఆయన స్పష్టం చేశారు.

## పెరుగుతున్న గోదావరి ఉధృతి

- అధికార యంత్రాంగం అంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 20:** గోదావరి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. బుధవారం గోదావరి నీటి ఉధృతి అధికంగా ఉన్నందున రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా చెపడుతున్న ముందస్తు చర్యలపై ఎఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు, రంపచోడవరం సబ్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, పోలవరం పిఐపి.ఎ ప్రత్యేక కలెక్టర్, జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులు, తహసీల్దార్, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ టేలికాన్ఫరెన్స్ నిర్వహించ్చారు ముందుగా ముంపుకు గురైయ్యే మండలలైన రంపచోడవరం, చింత్తూరు, విఆర్ పురం మండల తహసీల్దార్లతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కానున్న దృష్ట్యా సిద్ధంగా ఉండాలని ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు చేర్యలు చేపట్టాలన్నారు. ముందుగా ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. మందులు అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైనచోట్ల లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భవతులు, పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు కావలసిన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలని, కావలసిన జనరేటర్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దండోరా వేసి ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. నిత్యావసర సరుకుల పంపిణి పై ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు.

సంబంధిత అధికారులు నేరుగా గ్రామాలకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని సత్వరం పరిష్కరించాలని, ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు అప్రమత్తం అవసరమన్నారు. రెండవ ప్రమాద హెచ్చరికకు ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ టెలికాన్ఫెరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కె. సింహాచలం, అపూర్వ భరత్, చింతూరు ఎఎస్పి, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, వివిధ శాఖల అధికారులు సంబంధిత మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్ లు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం టిడిపి కేంద్ర కార్యాలయం లో వినతులు స్వీకారిస్తున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 20:**రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచిన వినతులను మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్వీకరించారు ఈ సందర్భంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాధ్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుంది అని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు దువ్వరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత వేతనాలు అందజేయాలి

**ఎన్.యమ్.ఆర్ వేతనాల స్థిరీకరణ**

జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ



**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 20:** ,2024-2025 ఎన్.యమ్.ఆర్ వేతనాల స్థిరీకరణలో నిర్దేశిత వేతనాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు.

బుధవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) సమావేశ మందిరంలో 2024-2025 సంవత్సరానికి సంబంధించి దినసరి వేతనాల స్థిరీకరణ జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఎన్.ఎమ్.ఆర్ టెక్నికల్/ నాన్ టెక్నికల్ వేతనాలు స్థిరీకరించారు. నాన్ టెక్నికల్ స్కిల్డ్ రూ 629/- సెమీస్కిల్డ్ రూ. 524/-, అన్ స్కిల్డ్ రూ. 472/- గా స్థిరీకరణ చేయగా, టెక్నికల్ ఐటిఐ క్వాలిఫికేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ కు రూ 739/-, ఎల్సిఈ / ఎల్ఎమ్ఈ / ఎల్ఈఈ వర్క్ ఇన్స్పెక్టర్కు రూ. 1022/- బిఈ ( సివిల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్)కు రూ. 1315/- లుగా స్థిరీకరణ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ స్థిరీకరణ జూలై 1, 2024 నుండి జూన్ 30, 2025 వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా మొత్తం వర్తిస్తుందన్నారు.

ఈ సమావేశానికి లేబర్ ఆఫీస్ సహాయ కమిషనర్ టి సుజాత, ముఖ్య ప్రణాళిక అధికారి పి ప్రసాద్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. టి ప్రతాప్, ఇరిగేషన్ ఎస్సీ ఆర్. నాగేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి డా. ఎమ్ తులసి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎ ప్రేమ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలి



**జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ**



**పాడేరు,పెన్ పవర్, ఆగష్టు 20:** సెప్టెంబర్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు పాండిచేరిలో జరుగనున్న జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన పాడేరు జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు వంతలి సింహాచలం, పాతుకోట రాజశేఖర్, తలారిసింగి సిఏహెచ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు గల్లెల రామ్ చరణ్, బుల్లేరి చంద్రశేఖర్ క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు.

## మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

**జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ.**




**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 20:** మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి అని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ పథకంలో జిల్లాలో పాడేరు మండలం ముంతమామిడి గ్రామంలో నిర్మిస్తున్న బహుళ ప్రయోజన భవనం (మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్) బుధవారం జాయింట్ కలెక్టర్ సందర్శించారు. భవన నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఈ భవనం ఒక మోడల్ భవనంగా తీసుకుని జిల్లాలో మిగిలిన భవనాలు నిర్మాణం చేపట్టాలన్నారు. కావలసిన ఫర్నిచర్ సిద్ధం చేయాలన్నారు. భవనంలో మల్టీ పర్పస్ హాలు, అంగన్వాడి సెంటర్, ఈఎన్ఎం సబ్ సెంటర్ ఉంటాయని, భవనం వాడుకలోకి రావడానికి కావలసిన సిబ్బందిని సిద్ధం చేసుకోవాలన్నారు.

ఈ పర్యటనలో పాడేరు ట్రైబల్ వెల్ఫేర్ ఎఈ దుర్గాప్రసాద్, మినుములూరు డాక్టర్, వనుగుపల్లి పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

## ఆర్‌వీ నగర్‌లో సెల్ టవర్ నిర్మాణం కోసం పీవోకు వైఎస్సార్సీపీ వినతిపత్రం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 20:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్వి నగర్ గ్రామంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించేందుకు సెల్ టవర్ ఏర్పాటు చేయాలంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి (పీవో) వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ, జీకే వీధి గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ సచివాలయము, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏపీఎఫ్‌డీసీ కార్యాలయాలు వంటి కీలక శాఖలు ఉన్నప్పటికీ, నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడంతో ఉద్యోగులు, గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సెల్ టవర్ ఏర్పాటుతో గ్రామానికి నాణ్యమైన నెట్‌వర్క్ సేవలు లభిస్తాయని, తద్వారా ప్రజల అవసరాలు తీర్చవచ్చని తెలిపారు. ఆర్ వి నగర్ గ్రామానికి నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని పీవోకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, పార్టీ నాయకులు, వార్డు సభ్యులు అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ నాయకుడు దుళ్ళ రామునాయుడు జన్మదిన వేడుకలు.





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల.**

**భవిష్యత్తులో రామనాయుడుకి మంచి స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చిన పంచకర్ల.**

**లంకెలపాలెం (పెన్ పవర్ )ఆగస్టు 20:** జీవీఎంసీ 85 వార్డు ఈ మ(రి)పాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు దుళ్ళ రామునాయుడు జన్మదిన వేడుకలు బుధవారం డిఆర్ఎన్. ఫ్రైడ్ లేఅవుట్లో ఘనంగా జరిగాయి. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దుళ్ళ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని పూల బొకే అందజేసి సాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు అభిమానులు పంచకర్ల సమక్షంలో దుళ్ళ తన జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం దుళ్ళ రామనాయుడును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న దుళ్ళ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో తరించాలని ఆకాంక్షించారు. రామనాయుడుకి తనకు దశాబ్ద కాల స్నేహం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రామనాయుడి రాజకీయ భవిష్యత్తుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంచి స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందు దొల్ల రామనాయుడు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

మండలంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామనాయుడుకి జన్మదిన కుశుభాకాంక్షలు. మాజీ మండల అధ్యక్షులు పైలా జగన్నాధ రావు, మాసవరపు అప్పలనాయుడు, పరవాడ మండలం జనసేన పార్టీ ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్, మండల తెలుగుదేశం జనసేన పార్టీల అధ్యక్షలు వియ్యపు చిన్నా, బొద్దపు శ్రీను కాసులు, వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు వ(ర్రీ) పరదేశి నాయుడు, సుందరపు శ్రీనివాసరావు, మోటూరు సన్యాసినాయుడు, బలిరెడ్డి అప్పారావు, జ(రి)పోతుల అప్పారావు, గొల్లవిల్లి పైడిరాజు, కరణం నర్సింగరావు, మడక రమణ, చింతకాయల ముత్యాలు, ఇందల వెంకటరమణ, శివ, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు చిరికి లోకేష్, డాక్టర్ ఎండి రాజు, బాబు, జగదీష్, గణేష్, నందవరపు రాము, డిఆర్ఎన్ యూత్ సభ్యులు, జన సైనికులు వీర మహిళలు తదితరులు దుల్లా రామనాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



## వంచుల గ్రామంలో రైతులకు అవగాహన కలిగించిన “పొలం పిలుస్తోంది” సదస్సు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల గ్రామ పంచాయతీ లో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం అంతర్గతంగా రైతు సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు పశు సంవర్ధక శాఖల పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించబడింది. ప్రత్యేకంగా ప్రకృతి వ్యవసాయంపై ఏపీ సీఎన్ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్) సిబ్బంది చాలా విపులంగా వివరించారు. మానవ ఆరోగ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా సాగు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. రైతులు రసాయన ద్రవ్యాలను తగ్గించి ప్రకృతి విధానాల వైపు మొగ్గు చూపాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనపల కాసులమ్మ,మండల టీడీపీ అధ్యక్షులు పొత్తురు కొండలరావు,వైసీపీ నాయకులు వనపల రాజేష్, లొంజా గణపతి, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం రైతుల్లో మంచి స్పందన కలిగించిందని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు.ద

## ఆర్పీ కుటుంబానికి వాసుపల్లి రూ.5000 చేయూత



**మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 20 :**పేదల పెన్నిధి, దక్షిణ పేద ప్రజల ఆపద్బాంధవు డు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తూర్పు కాపుకు చెందిన ఆర్. పి కుటుంబానికి రూ. 5000 చేయూతనందించారు. తన నిర్విరా మ ఆర్థిక సహాయంలో భాగంగా 35 వార్డులో తూర్పు కాపు కులానికి చెందిన ఆర్పి చందక పైడిరాజు భర్త చందక కర్నూ వెంకట్రావు ఇటీవల అకాల మృతి చెందడంతో వాసుపల్లి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఏ సహాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ఈ సందర్భంగా వాసు పల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం సర్వసాధారణం అన్నారు. కిడ్నీ సమస్యతో కొన్నేళ్లుగా మంచాన పడి భర్త మృతి చెందడం పట్ల విచారకరమన్నారు. మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిన పరిస్థితు లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆర్పి పైడ్రాజుకు వాసుపల్లి ధైర్యం చెప్పారు. తన సొంత నిధులతో దక్షిణ నియోజకవర్గ పేద ప్రజలకు తోచిన సహాయం అందించి అండగా నిలవడం తన బాధ్యతని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఆదివిష్ణు రెడ్డి , సౌత్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సువార్త రాజు(బుజ్జి ), సౌత్ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ మల్ల విజయ్ (బుజ్జి ) తదితరు లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన జనసేన నాయకులు మధు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:** పాడేరు ఏరియా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హుకుంపేట మండలం తడీగిరి పంచాయితీకి చెందిన గొప్పుగరువు గ్రామ నివాసి వర్ధన్ బాబురావును గూడెం కొత్త వీధి మండలం జనసేన పార్టీ వంచుల పంచాయతీ అధ్యక్షులు కూడ మధు కుమార్ పరామర్శించారు. ఆసుపత్రికి ప్రత్యేకంగా వెళ్లిన మధు కుమార్, బాబురావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన బాబురావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పాడేరు , ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ ముగింపు దినోత్సవం ఘనంగా నిర్వహించారు,





**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 20:** దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి గారు మాట్లాడుతూ ఒక్క 1 నుండి 19వ సంవత్సరం వయసుగల పిల్లలందరికీ నిలుపురుగుల నిర్మాణం కోసం భారతదేశము జాతీయ నులిపురుగుల దినోత్సవం పాటిస్తుందని తెలియజేశారు. నులిపురుగుల వలన పిల్లల శారీరిక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం మీద పడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెంజ్ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ నులిపురుగుల లక్షణాలు గూర్చి వివరించారు, కడుపునొప్పి వికారము వాంతులు విరోచనాలు ఆకలి లేకపోవడం బరువు తగ్గడం బలహీనత అలసట నిద్రలేమి వంటి లక్షణాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ %ు.చీ% రసూల్ ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు జువాలజీ విభాగ అధిపతి దామోదర్ రావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి గౌరీ శంకర్ పిడి ప్రసాద్ నాయుడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ ప్రధానోపాధ్యాయునికి ఘనసన్మానం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు20:** మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తే బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శెట్టి ప్రభుదాసుని బుధవారం డౌనూరు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ–ఈ పాఠశాల అన్ని విధాల అభివృద్ధి చెందటానికి హెచ్ఎం ప్రభుదాస్ విశేషంగా కృషి చేశారని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సక్రమ హాజరుకు, విద్యార్థుల సరైన విద్యా ప్రమాణాలు సాధించడానికి ప్రభుదాస్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచే వారని, పాఠశాలకు అవసరమైన భవనాలు మంజూరుకు చాలా కృషి చేసి, నాడు నేడు పనులు కూడా సక్రమంగా చేసి విద్యార్థులకు చక్కని సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ ప్రాంతంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని ప్రభుదాస్ అన్నారు.ఇక్కడ పనిచేసిన కాలంలో సిబ్బంది, గ్రామస్తులు ,నాయకులు,విద్యా కమిటి సభ్యులు చక్కగా సహకారం అందించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవి రవికుమార్,పాఠశాల సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించారు.

## పంటల స్థితిగతులపై పరిశీలన చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:**గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పంటల స్థితిగతులను సమీక్షించేందుకు మరియు రైతులకు తగిన సలహాలు అందించేందుకు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్ బాబు,జోగారావు వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి జీకే వీధి మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్ర సందర్శన చేపట్టారు. పెదవలస,సాగులు, బూసులు,తూరు మామిడి, సంపెంగ గొంది,ఎర్ర చెరువులు, రింతాడ, దుచ్చెరపాలెం మరియు ఏబులం గ్రామాల్లో వరి, వేరుశనగ, మొక్కజొన్న, రాగి, తీపి దుంప, పసుపు తదితర పంటల పలు దశలను పరిశీలించారు. కొన్ని చోట్ల వరి పొలాల్లో కట్టలు తెగి నీరు ప్రవహించినా, పంట నష్టమేమీ పెద్దగా కనిపించలేదని వారు తెలిపారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం గాలిలో తేమ శాతం అధికంగా ఉండటంతో పాటు రాత్రిపూట ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఈ వాతావరణ పరిస్థితుల వలన 15%-%30 రోజుల వయసు ఉన్న రాగి పంటలో అగ్గి తెగులు విస్తరిస్తోందని గుర్తించారు. దీని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అలాగే, తీపి దుంప పంటపై పురుగుల ప్రభావం కనిపించి ఆకులపై రంధ్రాలు ఏర్పడినట్టు గుర్తించి, నివారణకు లీటరు నీటికి 5%-%10 మిల్లీలీటర్ల వేపనూనె కలిపి పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు.ఈ క్షేత్ర సందర్శనలో జీకే వీధి ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు సింహాచలము, సౌందర్య,వెటర్నరీ అసిస్టెంట్ బేర బాలయ్య మరియు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యు.చీడిపాలెం పిహెచ్సిలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 20 :**మండలంలోని మారుమూల యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. హేమంత్ చౌదరి, మరియు సిబ్బంది మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత తోనే దోమల నివారణ సాధ్యమని, కావున ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, తద్వారా దోమలను నియంత్రించుకోవాలని కోరారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ జలుమూరి ఆనంద్, హెచ్ వి లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ గంగరాజు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల స్థితిగతులపై పరిశీలన చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:**గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పంటల స్థితిగతులను సమీక్షించేందుకు మరియు రైతులకు తగిన సలహాలు అందించేందుకు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్ బాబు,జోగారావు వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి జీకే వీధి మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్ర సందర్శన చేపట్టారు.పెదవలస,సాగులు, బూసులు,తూరు మామిడి, సంపెంగ గొంది,ఎర్ర చెరువులు, రింతాడ, దుచ్చెరపాలెం మరియు ఏబులం గ్రామాల్లో వరి, వేరుశనగ, మొక్కజొన్న, రాగి, తీపి దుంప, పసుపు తదితర పంటల పలు దశలను పరిశీలించారు. కొన్ని చోట్ల వరి పొలాల్లో కట్టలు తెగి నీరు ప్రవహించినా, పంట నష్టమేమీ పెద్దగా కనిపించలేదని వారు తెలిపారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం గాలిలో తేమ శాతం అధికంగా ఉండటంతో పాటు రాత్రిపూట ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఈ వాతావరణ పరిస్థితుల వలన 15%-%30 రోజుల వయసు ఉన్న రాగి పంటలో అగ్గి తెగులు విస్తరిస్తోందని గుర్తించారు. దీని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అలాగే, తీపి దుంప పంటపై పురుగుల ప్రభావం కనిపించి ఆకులపై రంధ్రాలు ఏర్పడినట్టు గుర్తించి, నివారణకు లీటరు నీటికి 5%-%10 మిల్లీలీటర్ల వేపనూనె కలిపి పిచికారీ చేయాలని సలహా ఇచ్చారు.ఈ క్షేత్ర సందర్శనలో జీకే వీధి ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు సింహాచలము, సౌందర్య,వెటర్నరీ అసిస్టెంట్ బేర బాలయ్య మరియు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తల్లి చెంతకు తప్పిపోయిన బాలికలు

పోలీసులు భద్రంగా అప్పగింపు

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 20 :**విశాఖపట్నంలోని కంచరపాలెం ప్రాంతంలో తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను పోలీసులు భద్రంగా వారి తల్లి చెంతకు చేర్చారు.గవర కంచరపాలెం నివాసితురాలైన గేదెల రేఖ, రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఒక స్టాల్‌లో పని చేస్తుంటారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయం లో విధులకు వెళ్లిన ఆమె, తన కుమార్తెలు గేదెల శృతి (9), గేదెల ప్రీతి (10)లను ఇంట్లో ఉంచి వెళ్లింది. రాత్రి 11 గంటలకు ఇంటికి చేరుకున్న రేఖ, పిల్లలు ఇంట్లో లేకపోవడం గమనించి సమీప ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా ఫలితం లేకపోవడంతో వెంటనే కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి, బాలికల ఫొటోలు, వివరాలను వాట్సాప్ గ్రూప్‌లలో పంచి గాలింపు ప్రారంభిం చారు. ఇదిలా ఉండగా, ఆర్.పి.పేట రైల్వే ట్రాక్ సమీపంలోని జిమ్ ఆవరణలో సంచరిస్తున్న బాలికలను స్థానిక మహిళ సబీనా గుర్తించి, ఎందుకు బయట ఉన్నారని ప్రశ్నించారు. ఒక మొబైల్ ఫోన్ పోయిందని, తల్లి మందలిస్తుంద ని భయంతో బయటకు వచ్చామని బాలికలు తెలిపారు.సబీనా వెంటనే విషయాన్ని అంగ న్వాడీ టీచర్ ఎస్. సుశీలకు తెలియజేయగా, రాత్రి సమయం కావడంతో చిన్నారులను తాత్కాలికంగా తనింట్లో ఉంచాలని, ఉదయం పోలీసులకు అప్పగిద్దామని ఆమె సూచించారు.

మంగళవారం ఉదయం సచివాలయ ఎం.ఎస్. కె.కి సమాచారం అందించడంతో, అప్పటికే బాలికలు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందినట్లు గుర్తించారు. వెంటనే కంచరపాలెం సీఐ రవికు మార్ నేతృత్వంలో పోలీసులు బాలికలను సురక్షితంగా వారి తల్లి గేదెల రేఖకు అప్పగించారు.

పోలీసుల అప్రమత్తత, స్థానికుల సహకారం వల్ల ఇద్దరు చిన్నారులు సురక్షితంగా తల్లిని చేరడం ఆనందం వ్యక్తం చేశారు.

## పారిశ్రామిక ప్రాంతం లో చవితి సంబరాలు మొదలు



**గాజువాక :**పెన్ పవర్ ,**ఆగస్టు 20** జి వి యం సి 69 వ వార్డు తుంగలం గ్రామంలో శ్రీ విజయరామ స్వామి ఆలయ ప్రాంగణంలో వినాయక చవితి మహోత్సవాలు ఈ కాకి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి తుంగలం యూత్ వారు అత్యంత వైభవంగా పందిలాట మహోత్సవం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో తుంగలం గ్రామ పెద్దలు నాయకులు మహిళలు రెడ్డి తుంగలం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చాపగడ్డ కుమ్మరవీధి రోడ్డు దురవస్థ॥ వర్షాలు కురిస్తే గ్రామస్థుల కష్టాలే ఎక్కువ







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 20:**అల్లూరి సీతారామ రాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని చాప గడ్డ కుమ్మర వీధి గ్రామ రహదారి వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇప్పటికే మట్టి రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో విద్యార్థులు, గ్రామస్థులు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన దుస్థితి ఎదురవుతోంది.గ్రామ రహదారి సమస్యపై అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఈ నేపథ్యంలో జీకే వీధి మండల పేసా కార్యదర్శి గబులంగి గణేష్ మాట్లాడుతూ, “ఇదంతా చూసే నాథుడు లేకపోవడం బాధాకరం. అత్యవసర సమయంలో ఆరోగ్య సమస్యలు ఎదురైనా 108 అంబులెన్స్ అందుబాటులోకి రాదు. డోలు సహాయంతోనే రోగులను తరలించాల్సిన పరిస్థితి ఉంది,” అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు ఈ రోడ్డు సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, స్థానిక అధికారులను కోరుతున్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం-సిఐటియు






**అరకులోయ పెన్ పవర్ 20:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుజె. భగత్ రాం పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు అరకులోయ మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సాగర ప్రభుదాస్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె. భగత్ రాం మాట్లాడారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను రక్షించాల్సిన బదులు, ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టాలు, నిర్ణయాలు కార్మిక వర్గాలను దెబ్బతీస్తున్నాయని ఆయన విమర్శించారు. పెరుగుతున్న ధరలు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని దీంతో కార్మిక కుటుంబాలు ఆర్థికంగా నష్టం పోతున్నారని అన్నారు. తక్షణం అన్ని ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ వేస్ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు కేంద్రంలో బిజెపి విధానానికి నిరసనగా జరిగిన సమ్మెను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర మోడీ కార్మికులకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు చేయాలని అన్నారు.ఇప్పటికైనా నాలుగు లేబర్ కోట్లు తక్షణం రద్దు చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ“కార్మికుల శ్రేయస్సు కోసం పోరాడుతున్న సిఐటియు, కార్మిక హక్కులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు ఉద్యమాలను మరింత బలపరుస్తుంది.ప్రభుత్వాల అన్యాయ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఏకతాటిపైకి రావాలి” అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ రంగాల ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు దామోదర్, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు ప్రభుదాసు, శ్రీను, ఐకెపి వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్ని, ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాడి రాజు, జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాద్రి, ప్రభాకర్, హాస్పటల్ వర్కర్స్, తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈసీ పై రాహుల్ గాంధీ న్యాయపోరాటం సహేతుకమైనదే.

కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 20.పెన్ పవర్.**ఓటర్ల జాబితాలో లోపాలపై లోక్ సభలో ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ పార్టీఅగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన మొదలుపెట్టిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసి) విశ్వాసనీయతతో కూడిన సమాధానం చెప్పాల్సింది పోయి.అఫిడవిట్ దాఖాలు చేయాలనీ లేదా క్షమాపణ చెప్పాలని'అల్టీమేటం'జారీ చేయటం విశ్వాస రాహిత్యాన్ని ప్రదర్శించడమే అవుతోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో - ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు వాపోయారు.ఈ మేరకు బుధవారం ఆయన నియోజకవర్గ కేంద్రం కురుపాంలో విలేకరులతో మాట్లాడుతూ.బీహార్ లో ఓటర్ జాబితాల నిశిత పరిశీలన(ఎస్.ఐ.ఆర్) ప్రహసనం పై రాహుల్ గాంధీ ఆందోళన వాస్తవలకు అద్దం పడుతోందని,ముసాయిదా ఓటర్ల లిస్టులోంచి తొలగించిన వారి వివరాలను ప్రత్యేకంగా వెల్లడించనక్కర్లేదని,జాబితాలో ఎవరినైనా చేర్చక పోవడానికి కారణాలేంటో కూడా చెప్పనక్కర లేదని ఈసీ వాదించడం భాద్యతా రాహిత్యమేనని పేర్కొన్నారు.కాగా,ప్రజలపై ప్రభావం చూపించే నిర్ణయాలను ప్రకటించేటప్పుడు వాటికీ సంభందించిన అన్ని వాస్తవాలను బహిరంగ పర్చాలని సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(సీ) నిర్దేశిస్తోందని,పాలనా పరమైన,అర్ధన్యాయ తీర్మానలకు గల కారణాలేంటో ఆ నిర్ణయాల ప్రభావాలకు లోనయ్యే వ్యక్తులకు వివరించాలని సెక్షన్ 4(1)(డి)స్పష్టికరిస్తోందని దీనికి విరుద్ధంగా రాహుల్ గాంధీ పై ఈసీ ప్రకోపం ప్రదర్శించడం తగదన్నారు.బీహార్ ముసాయిదా జాబితా నుంచి తొలగింపునకు గురైన 65లక్షల మంది వివరాలను బయట పెట్టాలంటూ ఇటీవలా న్యాయ పాలిక(సుప్రీం కోర్ట్ )ఇచ్చిన ఆదేశాలు రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ పోరాటానికి మరింత ఊపిరులుదేటట్లు ఉన్నాయని స్లాఘీమ్చారు. మరి ముఖ్యంగా సక్రమైన ఓటర్ల లిస్టులు రూపొందించడంలో లోపాలు, ఈవిఎంలు,వివి ప్యాడ్ ల ద్వారా ఎన్నికల నిర్వహణ,కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై కొన్నేళ్లుగా వ్యక్తం అవుతున్న అనుమానాలు,ఆందోళనలు దేశావ్యాప్తంగా వెల్లు వెత్తుతున్న ఈ తరుణంలో లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ ఆధార్ యాత్ర ప్రజా స్వామ్య మూల సూత్రాలకు జీవం పోసేదిగా ఉందని చిన్నారావు ఉద్ఘాటించారు.

## సింహగిరిపై అత్యంత వైభవంగా పునర్వసు హెూమం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 20** : శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, సింహగిరి పైన గంగధార సమీపంలోని ఉప ఆలయం రామాలయంలో శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 20 బుధవారంనాడు పునర్వసు హెూమం అత్యంత శోభాయమానంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాథరావు ఆదేశాల మేరకు ఆలయ స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేద పండితులు నాదస్వర వేదఘోషల మధ్య ఘనంగా నిర్వహించారు. హెూమం సందర్భంగా శ్రీరామ షడక్షరి పారాయణం, సంక్షిప్త రామాయణ పారాయణం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వాహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బరువు సత్యశ్రీనివాస్, పి.ఆర్.ఓ. నాయుడు, ఆలయ ఉద్యోగులు, భక్తులు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొని శ్రీరాముని దివ్యగుణగణాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతి కలిగినదిగా నిర్వాహకులు తెలిపారు.

## లక్ష్మీ నగర్ కొండవాలు ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి నాయకులు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 20 :** ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు ఆదేశాలు మేరకు 91వ వార్డు, గోపాలపట్నం, లక్ష్మీనగర్ రిటర్నింగ్ వాల్, కాలువలు, సీసీ రోడ్లు, నిర్మాణ ప్రాంతాలను 91వ వార్డు టీడీపీ అధ్యక్షులు నారిపిన్ని సత్తిరాజు, నరవ అనూష, ఏఈ వెంకటలక్ష్మి, అలజింగి శ్రీను, బోనేల రామకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని, తగు చర్యలు త్వరగా చేస్తామని చెప్పడం జరిగింది.

# అందరి వాడిని...అందరికీ మిత్రుడిని !

**హైదరాబాద్ పెన్ పవర్:** ఒక్క మాటలో ఆయన తేల్చేశారు. తాను అందరి వాడిని అని ఆయన స్పష్టంగా చెప్పేశారు తనకు అందరూ స్నేహితులే అని కూడా అన్నారు. తనకు రాజకీయ వాసనలు లేవని కానీ రాజకీయ పార్టీల నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. తాను ప్రతీ ఒక్కరికీ తెలుసు అని అలాగే అన్ని పార్టీలలోని కీలక నేతలు తనకూ తెలుసు అన్నారు. ప్రతీ వారితో చాలా చక్కని మిత్ర బంధం ఉందని కూడా చెప్పారు. ఇంతకీ ఎవరాయన అంటే ఇండియా కూటమి తరఫున ఉప రాష్ట్రపతి పదవికి పోటీ పడుతున్న జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి.



**మాట పక్కా..మనిషి పక్కా :**

ఆయన మాట పక్కాగా ఉంది. మనిషి కూడా పక్కాగా ఉన్నది ఉన్నట్లుగా చెప్పే నైజం. ముక్కుసూటితనం ఆయన లక్షణం. అందరితో మంచి సంబంధాలు ఉన్నాయీ అంటే ఆయన ఎంతటి స్నేహశీలి అన్నది తెలుస్తూనే ఉంది. ఇక ఆయనది న్యాయ రంగంలో సుదీర్ఘమైన ప్రస్థానం ఉంది. అందుకే ఆయనకు ఎందరితోనో ప్రత్యక్షంగా పరోక్షంగా పరిచయాలు ఉన్నాయి. నిలువెత్తు నిజాయతీకి రూపంగా ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి తాజాగా ఒక మీడియా సంస్థతో మాట్లాడినపుడు ఉప రాష్ట్రపతి ఎన్నికల మీద ఆయనకు ఉన్న ఆలోచనలు అవగాహన విషయ పరిశీలన అన్నీ అందరికీ పూర్తిగా అర్థం అయ్యాయి.

**నంబర్ గేమ్ కాదు ఇది :**

ఈ మాట ఎంత చక్కగానో ఆయన చెప్పారనిపించింది. అవును ఇది విజ్ఞుల ఎన్నిక. ఒక రాజ్యాంగబద్ధమైన పదవికి జరిగే ఎన్నిక. ఉప రాష్ట్రపతి. దేశంలోనే రెండవ అతి పెద్ద రాజ్యాంగ పదవి. అందుకే దీనిని ఆయన నంబర్ గేమ్ తో అసలు చూడడం లేదు ఆ మాటను కూడా ఆయన అంగీకరించడం లేదు కూటములు వాటికి ఉన్న ఓట్లు, సంఖ్య ఇవన్నీ కాదని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అంటున్నారు. ఉప రాష్ట్రపతిని ఎంపీలు ఎన్నుకుంటారు అని ఆయన అన్నారు. అందువల్ల ఎంపీలే విజ్ఞతతో ఆలోచించి ఓటు చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**కూటముల మధ్య పోటీ కాదు:**

అందరూ అనుకుంటున్నట్లుగా ఇది కూటముల మధ్య పోటీ కానే కాదని సుదర్శన్ రెడ్డి తేల్చేశారు. వీరికి ఇంత మంది వారికి ఇంత మంది అన్న చర్చ అనవసరం అన్నారు. పార్లమెంట్ సభ్యులే ఓటర్లు కాబట్టి వారే విజేతను నిర్ణయిస్తారు అని ఆయన చెప్పుకొచ్చారు. వారే తగిన నిర్ణయం తీసుకుని వారే తన అభ్యర్థిత్వానికి విజయం చేకూరుస్తారని ఆయన అన్నారు.

**అభ్యర్థిత్వం అలా ఖరారు :**

ఇక తన ఉప రాష్ట్రపతి అభ్యర్థిత్వం ఖరారు మీద జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆసక్తికరమైన విషయం చెప్పారు. ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గె తనకు ఫోన్ చేశారని కోరారని చెప్పారు. అలా ప్రతిపాదన తన వద్దకు వచ్చిందని అన్నారు ఆ మీదట తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి సహా ఇతర నేతలు తనను కలిశారు అని ఆయన వివరించారు. అంతా కలసి చర్చించిన తరువాతనే తన అభ్యర్థిత్వం ఖరారు అయింది అని తెర వెనక జరిగిన సంగతులను ఆయన ఆసక్తికరంగా వివరించారు. ఇండియా కూటమి అభ్యర్థిగా తనను ఎన్నుకున్నందుకు ఆయన ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియచేశారు.

**టీడీపీ వైసీపీ బీఆర్ఎస్ ఓకే :**

తెలుగుదేశంతో మంచి సంబంధాలు ఉన్నాయి. వైసీపీలో కూడా మంచి పరిచయస్తులు ఉన్నారని ఆయన అన్నారు. అంతే కాదు బీఆర్ ఎస్ తోనూ తనకు తెలిసిన వారు చాలా మంది ఉన్నారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ఇవాళా నాకు నేనుగా కొత్తగా వారికి చెప్పాల్సింది లేదని అన్నారు. వారు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకుంటారనే భావిస్తున్నాను అని సుదర్శన్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనుభవం కలిగిన నాయకుడని ఆయన అన్నీ ఆలోచించే నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని చెప్పారు.

అవసరం అయితే అన్ని రాష్ట్రాల్లో ఉన్న పార్లమెంట్ సభ్యులను కలుస్తాను అని ఆయన చెప్పారు. తనకు ఎవరితోనూ పేచీ పూచీ లేదని ఏ ఇబ్బందీ లేదని కూడా చాలా ఓపెన్ మైండ్ తోనే సుదర్శన్ రెడ్డి చెప్పారు. మొత్తం మీద చూస్తే ఆయన మాట తీరు కానీ ఆలోచనా విధానం కానీ ఆయన ఓపెన్ గా వ్యవహరించే తీరు కానీ ఆ అత్యున్నత పదవికి సరిగ్గా సరిపోతాయని అంతా అంటున్నారు. రెడ్డి గారు బ్రహ్మాండమైన అభ్యర్థి అన్నది పలువురి మాటగా ఉంది.

# ఢిల్లీలో లోకేశ్ కొత్త రికార్డు.. చంద్రబాబును మరిపించేలా ఢిల్లీ టూర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ మంత్రి, టీడీపీ భావినేత లోకేశ్ ఢిల్లీ టూర్ పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఆదివారం రాత్రి ఢిల్లీ వెళ్లిన లోకేశ్ మంగళవారం తిరిగొచ్చారు. సోమవారం రోజాంతా ఢిల్లీలో బిజీబిజీగా గడిపిన మంత్రి లోకేశ్.. ఢిల్లీలో తన తండ్రి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును మరిపించేలా పలు కార్యక్రమాలను ముగించారు. సహజంగా ఢిల్లీ నుంచి నిధులు తీసుకురావడంలో చంద్రబాబుకు ఓ రికార్డు ఉంటుంది. ఆయన ఢిల్లీ వచ్చారంటే ప్రాజెక్టులు, ఫండ్స్ అంటూ కేంద్ర మంత్రులను వరసపెట్టి కలుస్తూ రాష్ట్రానికి కావాల్సినవి సాధిస్తారని చెబుతుంటారు. అయితే ఈ సారి ఆ పనిని లోకేశ్ పూర్తి చేశారని అంటున్నారు. ఢిల్లీలో ఏకధాటిగా 13 గంటలపాటు 8 మంది కేంద్రమంత్రులను కలిసిన లోకేశ్.. రాష్ట్రం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. కోరుకున్న ప్రాజెక్టులను సాధించారని చెబుతున్నారు.



ఈ పర్యటనలో తొలిసారిగా టీడీపీ పార్లమెంటరీ కార్యాలయాన్ని లోకేశ్ సందర్శించారు. ఆయనకు టీడీపీ, జనసేన ఎంపీలు ఘన స్వాగతం పలికారు. ఇక కేంద్ర మంత్రులతో ముందస్తు అపాయింట్మెంట్ తీసుకున్న లోకేశ్.. కేవలం 13 గంటల్లో 8 మంది కేంద్ర మంత్రులను కలవడం విశేషంగా చెబుతున్నారు. ఇందులో ప్రధానంగా కేంద్ర ఎరువులు, రసాయనశాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో లోకేశ్ భేటీ విజయవంతం అయిందనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం దేశంలో ఎరువుల కొరత ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో సరపడా ఎరువులు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల కష్టాలను తీర్చడమే అజెండాగా పెట్టుకున్న లోకేశ్ కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై రాష్ట్రానికి 29 వేల టన్నుల యూరియా సరఫరా చేసేలా ఒప్పించారు. కేవలం మూడు రోజుల్లో యూరియా రాష్ట్రానికి వచ్చేలా ఏర్పాట్లు చేయడం రైతులకు మేలు చేస్తోందని అంటున్నారు.అదేవిధంగా రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, విదేశాంగ మంత్రి జైశంకర్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, షిప్పింగ్, ఓడరేవుల మంత్రి సర్బానంద సోనోవాల్, రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామణ్ తో లోకేశ్ వరుసగా భేటీ లయ్యారు. కేంద్ర సహకారం, అభివృద్ధి పనులకు నిధులు, పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్సు తేవడం వంటి విషయాలపై కేంద్రమంత్రులతో చర్చించారు. ఇదే సమయంలో ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ముగిసిన సింగపూర్ పర్యటన విశేషాలను కేంద్ర మంత్రులతో పంచుకున్నట్లు చెబుతున్నారు.ప్రధానంగా లోకేశ్ పర్యటనతో ఖరీఫ్ రైతులకు మేలు జరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోకేశ్ ప్రయత్నాల వల్ల బుధవారం నాటికి 29 వేల టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అదేసమయంలో ఏపీలో స్థానిక పరిశ్రమల అభివృద్ధి, ప్లాస్టిక్ పార్కు ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కోరారు లోకేశ్. ఇక నితిన్ గడ్కారీతో సమావేశంలో విజయవాడలో ట్రాఫిక్ కష్టాలను తెచ్చిపెడుతున్న కానూరు-బందరు హైవే విస్తరణపై చర్చించారు. అదేవిధంగా ఇప్పటికే మంజూరు చేసిన హైదరాబాద్-గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా డీపీఆర్ లో చేర్చాలని కోరారు. అదేవిధంగా విజయవాడ ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తూర్పు బైపాస్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు అందించారు.ఇదే సమయంలో దేశంలో అతిపెద్ద పెట్రోలియం రిఫైనరీ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేలా లోకేశ్ ప్రయత్నాలు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ ఏడాది చివరి నాటికి బీపీసీఎల్ రిఫైనరీ పనులు ప్రారంభించేందుకు రాష్ట్రం తరపున అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్నామని కేంద్రం తరపున తన వంతుగా ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగు పూరిని కోరారు లోకేశ్.. ఇక ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే కార్మికులకు బీమా కల్పించాలనే వినూత్న ఆలోచనకు సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్ ను కోరారు. ఈ స్కీమ్ ద్వారా విదేశాల్లో పనుల కోసం వెళు తున్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరుపున సహకారం అందే అవకాశం ఉందంటున్నారు. ఇలా 8 మంది మంత్రులతో సమావేశమైన లోకేశ్ తన పర్యటనను దిగ్విజయంగా ముగించారు. వాస్తవానికి లోకేశ్ తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఢిల్లీ వస్తారని అనుకున్నా, చివరి నిమిషంలో ఆయన పర్యటన రద్దైంది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీలో సర్వం తానై లోకేశ్ అడుగులు వేయడం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది.

# అమెరికా ఆంక్షల దెబ్బ.. అలాస్కాలో పుతిన్ విమానాలకు ఇంధనానికి క్యాష్ కరువు!



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా-రష్యా సదస్సు కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బృందం అలాస్కాకు వచ్చినప్పుడు ఒక అనూహ్యమైన పరిస్థితి ఎదురైంది. తిరుగు ప్రయాణానికి తమ విమానాలకు ఇంధనం నింపుకోవాలంటే సుమారు $2,50,000 (సుమారు ?20 కోట్లు) నగదుగా చెల్లించాల్సి వచ్చింది. ఈ సంఘటన చిన్నదిగా అనిపించినా.. రష్యాపై అమెరికా విధించిన ఆంక్షల తీవ్రతను ఇది స్పష్టంగా చూపిస్తుంది.

**ఎందుకు నగదు చెల్లింపు అవసరమైంది?**

అమెరికా ఆంక్షల కారణంగా రష్యా బ్యాంకులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుండి దాదాపుగా వేరు చేయబడ్డాయి. %వాఔ×ఖీ% వ్యవస్థపై, US క్లియరింగ్ సిస్టమ్‌లపై రష్యాకు నిషేధం ఉంది. ఫలితంగా రష్యాకు చెందిన ఏ బ్యాంక్ కార్డు లేదా ఎలక్ట్రానిక్ చెల్లింపులు అయినా అమెరికాలో చెల్లుబాటు కావు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ప్రకారం పుతిన్ బృందం మూడు విమానాలతో అక్కడికి చేరుకుంది. ప్రతి విమానానికి సుమారు $85,000 ఇంధన బిల్లు వచ్చింది. మొత్తం బిల్లు $2,50,000కు పైగా ఉంది. ఎలక్ట్రానిక్ చెల్లింపులు సాధ్యం కానందువల్ల, ఈ మొత్తాన్ని కౌంటర్ వద్ద నగదు రూపంలోనే చెల్లించక తప్పలేదు. ఈ సంఘటన గురించి రూబియో స్పందిస్తూ “రష్యన్లు అలాస్కాలో దిగగానే నగదు ఇవ్వకపోతే విమానాలకు ఇంధనం రాలేదు. వారు ప్రతిరోజూ ఆంక్షల ప్రభావాన్ని అనుభవిస్తున్నారు,” అని పేర్కొన్నారు.

**ఆంక్షలు ఏం కవర్ చేస్తున్నాయి?**

అమెరికా, దాని మిత్ర దేశాలు రష్యాపై అనేక రకాల ఆర్థిక ఆంక్షలు విధించాయి. వాటిలో ప్రధానమైనవి ఆర్థిక పరిమితులు. రష్యా బ్యాంకులకు %వాఔ×ఖీ% వ్యవస్థకు యాక్సెస్ లేదు, అలాగే డాలర్ లావాదేవీలపైనా నిషేధం ఉంది. రష్యా అధికారులు, పారిశ్రామికవేత్తలు (ఒలిగార్కులు), ప్రభుత్వ సంస్థలకు చెందిన ఆస్తులపై పాశ్చాత్య దేశాల్లో నియంత్రణలు విధించారు. ముఖ్యంగా సాంకేతికత, రక్షణ రంగానికి సంబంధించిన వస్తువుల ఎగుమతులపై కఠినమైన నియంత్రణలు ఉన్నాయి.

**ఈ ఘటన ప్రాధాన్యం ఏమిటి?**

ఈ నగదు చెల్లింపుల సంఘటన అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన సందేశాన్ని పంపింది. రష్యా అధ్యక్షుడు ప్రయాణించిన విమానానికే ఈ పరిస్థితి ఎదురైందంటే, ఆంక్షలు ఎంత కఠినంగా ఉన్నాయో అర్థమవుతుంది. ఇది రష్యాను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుండి వేరు చేశాయన్న వాస్తవాన్ని బలపరుస్తుంది. అమెరికా ఆతిథ్యం ఇస్తున్నప్పటికీ, తన ఆంక్షలను ఏ మాత్రం సడలించలేదు. ఇది అంతర్జాతీయ సంబంధాలలో అమెరికా కఠిన వైఖరిని సూచిస్తుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసే వరకు అమెరికా తన ఆర్థిక ఆంక్షలను సడలించదని ఈ సంఘటన స్పష్టం చేసింది.

**అలాస్కా సదస్సు విస్తృత పరిణామం**

ఈ సదస్సులో పుతిన్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్నారు. ట్రంప్ క్రిమియాను తిరిగి ఇవ్వడం అసాధ్యమని, ఉక్రెయిన్ నాటోలో చేరడం సరైన నిర్ణయం కాదని పునరుద్ఘాటించారు. ఒక రోజులో యుద్ధాన్ని ముగిస్తానని గతంలో చెప్పిన తాను, అది చాలా క్లిష్టమైన ప్రక్రియ అని ఇప్పుడు అంగీకరించారు. పుతిన్‌తో చర్చలకు తాను సిద్ధమే కానీ, ఉక్రెయిన్ భూభాగాన్ని వదులుకోబోమని స్పష్టం చేశారు.

ఈ సంఘటన రష్యా ఆర్థిక వ్యవస్థ ఎంతగా ఒత్తిడిని ఎదుర్కొంటుందో సూచిస్తుంది. ఒక దేశాధినేత పర్యటనకే ఇంత ఇబ్బంది ఉంటే, సాధారణ వ్యాపారాలు, ప్రజల జీవితాలు ఎంతగా ప్రభావితమవుతాయో ఊహించడం కష్టం కాదు. ఈ చిన్న సంఘటన అంతర్జాతీయ రాజకీయాల పర్యవసానాలకు ఒక పెద్ద ఉదాహరణగా నిలిచింది.

## ఏపీలో పరాకాష్టకు చేరుకున్న మీడియా వార్.. సాక్షిపై రూ.10 కోట్లకు పరువునష్టం దావా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో మాజీ ముఖ్యమంత్రి జగన్ అనుకూల మీడియాకు ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న యుద్ధం మరో మలుపు తిరిగింది. జగన్ కుటుంబ యాజమాన్యంలోని సాక్షి పత్రిక, సాక్షి మీడియా చానల్ పై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరువు నష్టం దావా వేశారు. ఈ నెల 10, 14వ తేదీల్లో సాక్షి పత్రిక, టీవీల్లో తన పరువుకు నష్టం కలిగేలా కథనాలు ప్రసారం చేశారని బీఆర్ నాయుడు ఆరోపించారు. తనకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే, టీటీడీకి రూ.10 కోట్లు చెల్లించాలని టీటీడీ చైర్మన్ నోటీసులు పంపారు. దీంతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సాక్షి మీడియాతో యుద్ధానికి సిద్ధమయ్యారని అంటున్నారు.అయితే టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పంపిన నోటీసులకు భయపడేది లేదని సాక్షి యాజమాన్యం ప్రకటించింది. ‘ఉడత ఊపులకు తాము భయపడం’ అని చెప్పడమే కాకుండా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హయాంలో టీటీడీలో అరాచకాలు పెరిగిపోతున్నాయని పునరుద్ఘాటించింది. టీటీని రాజకీయాలకు అతీతంగా ఉంచాలన్నదే తమ ప్రయత్నమని, సామాన్యుల భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి పోరాడుతామని ప్రకటించింది. దీంతో ఇరువర్గాలు తగ్గేదేలా అన్నట్లు వ్యవహరించడంతో ఈ వివాదం ఎంతవరకు వెళుతుందనే ఉత్కంఠ ఎక్కువవుతోంది.టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు టీవీ 5 చైర్మన్ గాను వ్యవహరిస్తున్నారు. అయితే ఆయన చైర్మనుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీటీడీలో పలు సంఘటనలు చోటుచేసుకున్నాయని సాక్షి కథనాలు రాస్తోంది. అయితే ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలకు తాను బాధ్యత వహించానని వివరణ ఇస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు సాక్షి తమ పై పత్రిక, టీవీ చానల్ లో ఉద్దేశపూర్వకంగా తన పరువుకు నష్టం కలిగేలా చేస్తున్నారని మండిపడుతున్నారు. గతంలో కూడా టీవీ5 పై విషం చిమ్మే ప్రయత్నాలు చేశారని చెబుతున్నారు. సాక్షి మీడియాను కట్టడి చేసేందుకు న్యాయపోరాటం చేయాలని చైర్మన్ నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు.ఇక పరువు నష్టం దావా వేసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తన ప్రత్యర్థి చానల్ సాక్షి ప్రసారాలు నిలిపివేయాలని కోరుతూ కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిత్వ శాఖను కోరతానంటూ ప్రకటించడం కూడా విశేషం. స్వతహాగా ఓ మీడియా చానల్ కు అధిపతి అయిన బీఆర్ నాయుడు మరో చానల్ అనుమతి రద్దు చేయాలని కోరడం రాజకీయంగా ఆసక్తిరేపుతోంది. దీంతో అధికార, విపక్షాల మధ్య జరిగే రాజకీయ యుద్ధం.. మీడియా వార్ గా మారిందనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా సాక్షి, వైసీపీ నేతలపై 100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తామని టీవీ5 యాజమాన్యం ప్రకటించింది. అయితే ఇప్పుడు టీటీడీ తరుపున నోటీసులు జారీ చేయడం, తన మీడియాను చూసి ఓర్వలేకే సాక్షి తప్పుడు కథనాలు రాస్తుందని చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పడంతో రెండు మీడియా సంస్థల మధ్య ఆధిపత్య పోరులో టీటీడీని మధ్యలోకి లాగారని అంటున్నారు.

# సింగరేణికి స్వర్ణ కాంతులు

**హైదరాబాద్ పెన్ పవర్:** మూడు తరాల కార్మికుల చెమట బిందువులకు ప్రత్యక్ష నిదర్శనం సింగరేణి గనులు. దాదాపు 133 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వందల కోట్ల రూపాయల ఆదాయం తెచ్చిపెడుతన్నది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశానికి వెలుగులు పంచుతున్నది సింగరేణి. తాజాగా సింగరేణి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం సంస్థ భవిష్యత్ ను ఉజ్వలంగా మార్చబోతున్నది. తరతరాలుగా తరగని నల్ల బంగారం అందిస్తున్న సింగరేణి మరో మైలు రాయిని చేరుకోబోతున్నది.

**ఖనిజాల అన్వేషణలో..**

ఇప్పటి వరకు బొగ్గు మైనింగ్‌కే పరిమితమైన ఈ సంస్థ, తొలిసారిగా కీలక ఖనిజాల రంగంలో అడుగుపెట్టింది. కర్ణాటకలోని దేవదుర్గ్ బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్‌ను ఆన్లైన్ వేలంలో సింగరేణి సాధించడం విశేషంగా నిలిచింది. ఈ లైసెన్స్ సాధించడం సింగరేణికి కేవలం ఒక అవకాశమే కాకుండా, భవిష్యత్తులో నిరంతర లాభాలను తెచ్చిపెట్టే బంగారు అడుగుగా భావిస్తున్నారు.

**మూడు రాష్ట్రాల్లో అడుగుపెట్టిన సింగరేణి**

కేంద్ర ప్రభుత్వం మార్చి 13న కీలక ఖనిజాల లైసెన్సుల కోసం వేలం మొదలు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వ సూచనతో సింగరేణి కూడా ఈ వేలంలోకి దిగింది. నిపుణుల బృందం అధ్యయనం అనంతరం మధ్యప్రదేశ్‌లోని పదార్ ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రగిరి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటక దేవదుర్గ్ బంగారం, రాగి బ్లాక్‌లను అనుకూలంగా గుర్తించింది. ఈ నెల 13, 14, 19 తేదీల్లో జరిగిన వేలాల్లో, చివరకు ఆగస్టు 19న దేవదుర్గ్ బ్లాక్‌ను సింగరేణి సాధించడం విశేషం.

**ఐదేండ్లు.. 90 కోట్లు..**

సింగరేణి సంస్థ 37.75 శాతం రాయల్టీ కోట్ చేసింది. దీంతో వేలంలో సింగరేణి ఎల్-1 బిడ్డర్‌గా నిలవడం విశేషం. ఇది సంస్థ చరిత్రలో మరో మైలురాయి. రాబోయే ఐదేళ్లలో అన్వేషణ పూర్తవుతుంది. ఈ పనులకు దాదాపు 90 కోట్ల ఖర్చు అవుతుంది. అందులో 20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇవ్వనుంది. అనంతరం కేంద్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాతే మైనింగ్ హక్కుల వేలం ఉంటుంది. వేలంలో మైనింగ్ హక్కులు ఎవరు దక్కించుకున్నా సింగరేణి సంస్థకు ఆ బ్లాక్ నుంచి వచ్చే రాయల్టీలో 37.75 శాతం లైఫ్ లాంగ్ చెల్లించాల్సి ఉంటుంది.

**సింగరేణికి లాభాలు ఏంటి?**

ఈ లైసెన్స్ ద్వారా సింగరేణి భవిష్యత్ కు ఆదాయ వనరులు మరింత విస్తరించనున్నాయి. ఇప్పటి వరకు బొగ్గు ఆధారంగా ఉన్న సింగరేణి, బంగారం, రాగి వంటి ఖనిజాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఉంది. రాయల్టీ రూపంలో నిరంతరంగా వచ్చే ఆదాయం సింగరేణి ఆర్థిక స్థితిని బలపరచనుంది. అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో కూడా సింగరేణి తన స్థానాన్ని స్థిరపరుచుకోగలదు.

# సీఎంపై దాడిచేసిన వ్యక్తి మామూలోడు కాదు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై షాకింగ్ దాడి జరిగింది. ఆమె అధికారిక నివాసంలో ప్రతి వారం జరుగుతున్న జనసున్వాయి కార్యక్రమం (ప్రజలతో ముఖాముఖి) సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఉదయం 9 గంటల సమయంలో రేఖా గుప్తా తన నివాసంలో ప్రజల సమస్యలు విన్నారు. విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ క్రమంలో 30 సంవత్సరాల వయసున్న రాజేష్ భాయ్ ఖీమ్జీ భాయ్ సకారియా అనే వ్యక్తి వినతిపత్రం ఇచ్చే నెపంతో ముందుకు వచ్చాడు. తన సమస్యలను వివరించిన తర్వాత అకస్మాత్తుగా సీఎం రేఖా గుప్తాపై దాడి చేశాడు. మొదట ఆమె చెంపపై కొట్టడం, తర్వాత జుట్టు పట్టుకుని లాగడం జరిగింది. ఈ అనూహ్య పరిణామంతో అధికారులు, పోలీసులు షాక్‌కు గురయ్యారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుని సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

**దాడి వెనక కారణం**

ప్రాథమిక దర్యాప్తులో రాజేష్ భాయ్ గుజరాత్‌లోని రాజ్ కోట్ కు చెందిన వాడని పోలీసులు గుర్తించారు. అతని బంధువులలో ఒకరు జైలులో ఉన్నారని, అతన్ని విడుదల చేయాలని పిటిషన్‌తో ఢిల్లీకి వచ్చాడని సమాచారం. అతని వద్ద నుండి కోర్టు సంబంధిత పత్రాలు కూడా లభించాయి.
గుజరాత్ మీడియా నివేదికల ప్రకారం రాజేష్ భాయ్ ఒక జంతు ప్రేమికుడు. వీధికుక్కల సమస్యపై కోర్టు తీర్పు వెలువడిన తర్వాత అతను ఢిల్లీకి ప్రయాణించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గతంలో కూడా పలుమార్లు ఢిల్లీకి వెళ్లినట్లు అతని తల్లి తెలిపినట్లు వార్తలు వెలువడ్డాయి. అంతేకాకుండా అతనికి మానసిక సమస్యలు ఉన్నట్లు సమాచారం.

**అధికారుల స్పందన**

ఈ ఘటనపై ఢిల్లీ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రికి తలకు గాయమైందని బీజేపీ వర్గాలు ఆరోపించాయి. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# హైదరాబాద్ లో మళ్లీ 'రియల్' భూమ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం మరోసారి వార్తల్లో నిలిచింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించడానికి సిద్ధమైంది. ఇప్పటికే తుర్కయాంజాల్, బాచుపల్లి వంటి ప్రాంతాల్లోని ప్లాట్ల కోసం నోటిఫికేషన్లు జారీ చేసి, సెప్టెంబర్ 16 నుండి 18 వరకు తొలి విడత వేలం నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈసారి వేలంలో ప్రత్యేకించి కోకాపేటలోని భూములు హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఒక ఎకరం భూమి రూ.100 కోట్లకు పైగా అమ్ముడుపోయిన రికార్డును ఈసారి తిరగరాస్తుందా అన్నది ఇప్పుడు అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.

**తొలి విడతలో 82 ప్లాట్లు**

మొదటి దశలో మొత్తం 82 ప్లాట్లు వేలానికి రానున్నాయి. ఇందులో తుర్కయాంజాల్ లేఅవుట్‌లో 12 ప్లాట్లు, బాచుపల్లి లేఅవుట్‌లో 70 ప్లాట్లు ఉన్నాయి. అలాగే రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని మరికొన్ని ప్లాట్లను కూడా HMDA విక్రయించనుంది. తర్వాతి దశల్లో బైరామల్‌గూడ, పుప్పాలగూడ, చందానగర్, చెంగిచెర్ల, సూరారం, బౌరంపేట్ వంటి కీలకమైన ప్రాంతాల భూములను వేలం వేయనున్నారు.

**కోకాపేట నియోపోలిస్: మళ్ళీ అదే హాట్ డిమాండ్**

గతంలో కోకాపేట నియోపోలిస్‌లో జరిగిన భూముల వేలం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక చదరపు గజం ధర రూ.1 లక్ష వరకు పలకగా, ఒక ఎకరం భూమి ఏకంగా రూ.100 కోట్లకు పైగా అమ్ముడుపోయింది. ఈసారి కూడా కోకాపేటలోని సర్వే నంబర్ 144లో ఉన్న 8,591 గజాలు, సర్వే నంబర్ 146లో ఉన్న 1,400 గజాల భూములకు పెట్టుబడిదారుల నుండి భారీ డిమాండ్ ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందడంతో ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**బేస్ ప్రైస్, అంచనాలు**

మొదటి విడత వేలం కోసం ఒక చదరపు గజానికి రూ.30,000 నుండి రూ.35,000 వరకు బేస్ ప్రైస్ ఉండొచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే కోకాపేట, పుప్పాలగూడ వంటి ప్రధాన ప్రాంతాల్లో ధరలు ఈ బేస్ ప్రైస్ కన్నా అనేక రెట్లు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కార్నర్ ప్లాట్లకు ఎక్కువ పోటీ ఉంటుందని, బిడ్డర్లు భారీగా ధరలు పెంచే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంటున్నారు.

**పెట్టుబడిదారులకు స్వర్ణావకాశం**

ప్రస్తుతం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకున్న నేపథ్యంలో ఈ వేలం పెట్టుబడిదారులకు ఒక మంచి అవకాశంగా నిపుణులు సూచిస్తున్నారు. ఐటీ కారిడార్ విస్తరణ, మెట్రో కనెక్టివిటీ, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన వంటి కారణాల వల్ల కోకాపేట, పుప్పాలగూడ, బాచుపల్లి లాంటి ప్రాంతాలు భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఈ వేలం పాటలు పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు HMDA అధికారులు తెలిపారు, ఇది పారదర్శకతను పెంచుతుంది.
మొత్తంగా ఈసారి కోకాపేట భూముల వేలం గత రికార్డును తిరగరాస్తుందా లేదా అనేది ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వేలం ఫలితాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఈ బిల్లు పాస్ అయితే చంద్రబాబు రేవంత్ సీఎం పదవి పోతుందా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజు ఒక కీలకమైన బిల్లుని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులోని ముఖ్యాంశాలు చూస్తే చాలానే ఉన్నాయి. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉండే సందర్భంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు తమ పదవిని కోల్పోయేలా ఈ బిల్లుని రూపొంచారు ఈ బిల్లుని అనేకమైన నిబంధనలతో రూపొందించారు. అయితే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టడంతోనే మొత్తంగా విపక్షాలు వ్యతిరేకించాయి.

**ఇంతకీ ఏముంది ఆ బిల్లులో :**

ఇది ఒక ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ఇబ్బంది పెట్టే బిల్లు అని విపక్షాలు అంటున్నాయి. ఈ బిల్లు కనుక చట్టం అయితే కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి ఆ మీదట అరెస్టయి నెల రోజులు కస్టడీలో ఉంటే చాలు 31వ రోజున వారు మాజీ అయినట్లే. వారి సమ్మతి లేకపోయినా వారి పదవి ఊడినట్లే. అలా ఆటోమేటిక్ గా పదవి పోయేలా కీలకమైన నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. ఇక కొంతమంది అయితే తాము పదవులకు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం దానికదే వర్తిస్తుంది. దాంతో పదవిని వెంటనే కోల్పోతారు. అందుకే దీనిని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

**ద్వజమెత్తిన ప్రియాంకా గాంధీ :**

ఇక ఈ బిల్లు కనుక అమలులోకి వస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తన దర్యాప్తు సంస్థలతో అక్రమ అరెస్టులు చేయించి వారిని జైలు పాలు చేస్తే చాలు 31న రోజున పదవి కోల్పోతారు అని విమర్శించారు. ఈ విధంగా విపక్షాల ముఖ్యమంత్రులు మంత్రులను తొలగించే విధంగా ఈ బిల్లు ఉందని ఆమె ఫైర్ అయ్యారు. ఇది ప్రజాస్వామిక మూలాలను దెబ్బ తీసేదిగా ఆమె అభివర్ణించారు.

**విపక్షం మూకుమ్మడిగా :**

ఈ బిల్లుని అసలు ప్రవేశపెట్టే ఆలోచననే ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లు కనుక చట్టం అయితే మాత్రం కార్యనిర్వాహక సంస్థలే జడ్జీ స్థానంలోకి వస్తాయని వారే శిక్ష అమలు చేసే వారుగా మారుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక వారికి అపరిమిత అధికారాలు లభిస్తాయని అదే విధంగా విపక్షంలో ఉండే ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు ఈ నిబంధనలను దుర్వినియోగం చేయవచ్చునని ఆయన విమర్శించారు.

**బాబు రేవంత్ లకు ముప్పేనా :**

ఏపీలో చంద్రబాబు 2023లో అరెస్టు అయ్యారు. ఆయన ఏకంగా 53 రోజుల పాటు జైలులో ఉన్నారు. మరి ఈ బిల్లు ప్రకారం చూస్తే 30 రోజులు జైలులో ఉంటే చాలు ఇక వారి పదవి ఊడినట్లే. ఆ విధంగా చంద్రబాబుకు కూడా ఈ బిల్లు వల్ల ఇబ్బందే అంటున్నారు. అంతే కాదు తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి కూడా గతంలో అరెస్టు అయి చాలా కాలం జైలులో ఉన్నారు. అది కూడా 30 రోజుల పై మాటే. మరి ఆయన సంగతి కూడా ఇంతేనా అని చర్చించుకుంటున్నారు.

**జగన్ సైతం అదే విధంగా :**

ఇక వైసీపీ అధినేత జగన్ గతంలో పదహారు నెలలు ఏకంగా జైలులో ఉన్నారు. ఇక ఆయన మీద కొత్తగా కేసులు పెట్టడానికి కూటమి ప్రభుత్వం చూస్తోంది. ఈ నేపథ్యంలో ముప్పయి రోజులు జైలులో ఉంటే చాలు పదవీ భ్రష్టత్వం అంటే ఇక జగన్ సీఎం అయ్యే చాన్స్ ఉందా లేదా అన్నది మరో చర్చగా ఉంది. మొత్తం మీద చూస్తే ఈ బిల్లు విపక్షాల మీద ప్రయోగించిన అస్త్రంగా కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు తీఎవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

**బీజేపీ కూడా కార్నర్ :**

ఈ రోజు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. రేపటి రోజున విపక్షంలోకి వస్తే అపుడు ఇదే బిల్లు ఆ పార్టీకి కూడా ఇబ్బందిగా మారుతుందని అంటున్నారు. మరి బీజేపీ ఏమి ఆశించి ఈ బిల్లుని తెచ్చిందో తెలియదు కానీ అన్ని పార్టీలు విపక్షంలో వ్యతిరేకిస్తున్నాయి. ది
అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో సైతం దీని మీద చర్చ సాగుతోంది. ఒక వ్యక్తి మీద
కేసు నమోదు అయినపుడు కానీ అతను జైలులో ఉన్నపుడు కానీ నిందితుడు మాత్రమే అవుతారు అన్నది నిపుణులు చెప్పే మాట. నేరం రుజువు అయితే అపుడు అతను నేరస్థుడు అవుతారు. అలా కాకుండా ముందే పదవికి ఎసరు వస్తుందని కలవరపడుతున్నారు. మరి బీజేపీ వ్యూహం ఏమిటి అన్నది అయితే అర్థం కావడం లేదనే అంటున్నారు.

# మరిగిన నూనెపోసి హత్య.. భర్తను అతికిరాతకంగా చంపిన భార్య.. కారణం ఇదే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** సమాజంలో పరిస్థితులు మారాయి. ఒకప్పుడు అత్తింటి వేధింపులు ఎక్కువగా ఉండేవి. ఇవి భరించలేక కొంత మంది కోడళ్లు ఆత్మహత్య చేసుకునేవారు. మరికొంత మందిని అత్తింటివారే హత్య చేసేవారు.. కానీ పరిస్థితులు ఇప్పుడు పూర్తిగా మారాయి.. అత్తింటి చేతిలో భార్యలు మరణిస్తుండేవారు.. నేడు పుట్టింట్లోనే భర్తలు మరణిస్తున్నారు. వివాహేతర సంబంధాలు, భర్త వేధింపులు కారణం ఏదైనా కావచ్చు.. కానీ ఘటనలు మాత్రం ఒకేలా కనిపిస్తున్నాయ. వేధింపులు సైతం మారాయి. భర్తను అతి కిరాతకంగా హత్య చేస్తున్నారు భార్యలు..

**చెన్నైనగరంలో ఘటన**

చెన్నై నగరంలోని కొళత్తూర్‌లో కుటుంబ కలహం దారుణమైన హత్యకు దారితీసింది. మద్యం మత్తులో తరచూ గొడవపడే భర్తను భార్య మరిగిన నూనెతో దాడి చేసి హతమార్చింది. లక్ష్మీనగర్‌కు చెందిన ఖాదర్ బాషా (42) కొన్ని సంవత్సరాల క్రితం నిషాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె ఉంది. వివాహానంతరం ఖాదర్ మద్యానికి బానిసై తరచూ ఇంట్లో గొడవలు సృష్టించేవాడు. భార్యతో వాగ్వాదాలు జరిగేవి.. అవి ఒక్కోసారి తీవ్ర రూపం దాల్చేవి. పలు సార్లు బంధువులు మధ్యవర్తిత్వం చేసినా బాషాలో ఎలాంటి మార్పు కనిపించలేదు.


**హత్య జరిగిందిలా..**

ఈ నెల 9న రాత్రి ఖాదర్ మద్యం తాగి ఇంటికి వచ్చి నిషాతో గొడవకు దిగాడు. ఆగ్రహానికి గురైన ఆమె వంటగదిలో మరిగుతున్న నూనె తీసుకచ్చి భర్తపై పోసింది. తీవ్ర గాయాలపాలైన ఖాదర్ కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు అతన్ని స్థానిక హాస్పిటల్ కు తరలించారు. శరీరంపై 60 శాతం వరకు కాలిన గాయాలవడంతో వైద్యులు అత్యవసర చికిత్స అందించారు. అయితే అప్పటికి పరిస్థితి విషమించి మృతి చెందాడు.

**రంగంలోకి పోలీసులు**

సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితురాలు నిషాను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. హత్యకు మద్యం అలవాటు, తరచూ జరిగే గొడవలే కారణమని ఇప్పటికి నిర్ణయించారు. మృతుడు ఖాదర్ బాషా మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఉపరాష్ట్రపతి పోస్టుకు ఫస్ట్ నామినేషన్.. మోడీ తొలిసంతకం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజుజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్రహెూం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తదితరులు ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి రాజ్యసభ సచివాలయానికి వెళ్లి, రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీకి 20 సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. ఆయా పత్రాలపై సీపీ రాధాకృష్ణన్‌ను బలపరుస్తూ ప్రధాని మోడీ తొలి సంతకం చేశారు. ఇతర ఎన్డీయే పక్షాల నేతలు కూడా ఆయనను బలపరుస్తూ సంతకాలు చేశారు. అనంతరం, ఆయా పత్రాలను పరిశీలించిన రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీ.. సీపీ రాధాకృష్ణన్‌తో సంతాలు చేయించుకుని వాటిని స్వీకరించారు. కాగా, ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మరోసారి అభినందించారు. విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరోవైపు, ఉపరాష్ట్రపతి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రేపటితో ముగియనుంది. సెప్టెంబరు 9న పోలింగ్ జరగనుంది. దీనిలో పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో పాటు నామినేట్ అయిన వారు కూడా ఓటు వేయనున్నారు. రహస్య బ్యాలెట్ విధానంలో ఈ పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఎన్డీయే కూటమి తరపున తమిళనాడుకు చెందిన చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండీ కూటమి తరపున తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా నామినేట్ అయ్యారు.
ఇదిలావుంటే, 2022, సెప్టెంబరు నుంచి భారత ఉపరాష్ట్రపతిగా వ్యవహరించిన జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికకు
నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లేలా రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని నియమించింది. మరోవైపు.. తెలుగు వారైన సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలంటూ... కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ ముఖ్య నాయకులు తెలుగు ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు వద్ద కూడా.. ఇదే అభ్యర్థనలతో తెలుగు ఎంపీలను కాంగ్రెస్ నాయకులు కలుసుకున్నారు.

# ఒక్కరికీ A కేటగిరి లేదు: పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్.. 8 మంది ఔట్ 12 మంది ఇన్



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ మెన్స్ 2025–2026 సెంట్రల్ కాంట్రాక్టులను లిస్ట్ వచ్చేసింది. మంగళవారం (ఆగస్టు 19) 30 మంది సభ్యుల జాబితాతో కూడిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ పాకిస్థాన్ క్రికెట్ సౌతాఫ్రికా ప్రకటించింది. ఈ కాంట్రాక్ట్ లిస్ట్ లో ఒక్కరు కూడా ఏ కేటగిరిలో లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మూడు విభాగాలలో 30 మంది ఆటగాళ్లకు సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ లో చోటు సంపాదించారు. గత సంవత్సరం 27 మంది ఉండగా.. ఈ ఏడాది మరో ముగ్గురిని అదనంగా చేర్చారు. ఏ కేటగిరీలో ఉన్న బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ డెమోట్ అయ్యారు. మూడు ఫార్మాట్ లలో రెగ్యులర్ ప్లేయర్ కాకపోవడంతో ఈ స్టార్ క్రికెటర్లను బి కేటగిరిలో చేర్చారు.

బి, సి, డి కేటగిరీలో మొత్తం 10 మంది ఆటగాళ్లు ఉన్నారు. 12 మంది కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చగా.. ఎనిమిది ఆటగాళ్లను కాంట్రాక్ట్ లిస్ట్ నుంచి తొలగించారు. ఫాస్ట్ బౌలర్ షహీన్ అఫ్రిది ఒక్కడే కేటగిరీ బి లో తన పేరును నిలుపుకున్నాడు. అబ్రార్ అహ్మద్, హారిస్ రవూఫ్, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, షాదాబ్ ఖాన్ లకు కేటగిరీ సి నుండి కేటగిరీ బి కి ప్రమోషన్ లభించింది. టెస్ట్ కెప్టెన్ షాన్ మసూద్ ను డి కేటగిరిలో చేర్చడం షాకింగ్ కు గురి చేస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కు ముందు షాన్ మసూద్ ను టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పించనున్నట్టు తెలుస్తోంది. 12 మంది ఆటగాళ్లు అహ్మద్ డేనియల్, ఫహీమ్ అష్రఫ్ , హసన్ అలీ , హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మొహమ్మద్ అబ్బాస్, మొహమ్మద్ హారిస్, మొహమ్మద్ నవాజ్, సాహిబ్జాదా ఫర్హాన్, సల్మాన్ మీర్జా, సుఫ్యాన్ మోకిమ్ కొత్తగా కాంట్రాక్ట్ లిస్ట్ లో చోటు సంపాదించారు. మరోవైపు గత సంవత్సరం 27 మంది జాబితా నుండి తొలగించబడిన ఎనిమిది మందిలో అమీర్ జమాల్, హసీబుల్లా, కమ్రాన్ గులాం, మీర్ హంజా, మొహమ్మద్ అలీ, మొహమ్మద్ హురైరా, ముహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ ఉన్నారు.

**2025–26 పాకిస్తాన్ మెన్స్ సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్:**

కేటగిరీ బి (10 ప్లేయర్లు): అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫఖర్ జమాన్ , హారీస్ రవూఫ్, హసన్ అలీ, మహ్మద్ రిజ్వాన్, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, షాదాబ్ ఖాన్ మరియు షాహీన్ షా ఆఫ్రిది

కేటగిరీ సి (10 ఆటగాళ్లు): అబ్దుల్లా షఫీక్, ఫహీమ్ అష్రఫ్, హసన్ నవాజ్, మహ్మద్ హారీస్, మహ్మద్ నవాజ్, నసీమ్ షా, నోమన్ అలీ, సాహిబ్జాదా ఫర్హాన్, సాజిద్ ఖాన్ మరియు సౌద్ షకీల్

కేటగిరీ డి (10 మంది ఆటగాళ్లు): అహ్మద్ డానియాల్, హుస్సేన్ తలత్, ఖుర్రం షాజాద్, ఖుష్దిల్ షా, మహ్మద్ అబ్బాస్, మహ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ వసీం జూనియర్, సల్మాన్ మీర్జా, షాన్ మసూద్ మరియు సుఫ్యాన్ మొకిమ్

# ఆస్ట్రేలియాపై విశ్వరూపం.. అగ్రస్థానానికి సౌతాఫ్రికా స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ బుధవారం (ఆగస్టు 20) ప్రకటించిన ర్యాంకింగ్స్ లో మూడో స్థానంలో ఉన్న ఈ సఫారీ స్పిన్నర్ రెండు స్థానాలు ఎగబాకి టాప్ కు చేరుకోవడం విశేషం. ఆస్ట్రేలియాతో మంగళవారం (ఆగస్టు 19) జరిగిన తొలి వన్డేలో మహారాజ్ 5 వికెట్లతో చెలరేగాడు. 10 ఓవర్లలో 33 పరుగులిచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మార్నస్ లాబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కారీ, ఆరోన్ హార్డీలను తన స్పిన్ మాయాజాలంతో ఔట్ చేశాడు. ఈ మ్యాచ్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్న మహారాజ్.. ఒక రోజు తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో టాప్ కు దూసుకొచ్చాడు. శ్రీలంక స్పిన్నర్ మహీష్ తీక్షణ రెండో స్థానానికి పడిపోయాడు. రెండో స్థానంలో ఉన్న కుల్దీప్ యాదవ్ ర్యాంక్ మూడో స్థానానికి దిగజారింది. జడేజా 9 ర్యాంక్ లో నిలిచాడు. నమీబియా స్పిన్నర్ బెర్నార్డ్ స్కోల్జ్, ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. టీమిండియా ఫాస్ట్ బౌలర్లు మహమ్మద్ షమీ 13, బుమ్రా 14, సిరాజ్ 15వ స్థానంలో కొనసాగుతున్నారు. ఆల్ రౌండర్ విభాగానికి వస్తే జడేజా ఒక్కడే టీమిండియా నుంచి 10 స్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆల్ రౌండర్ ఓమర్జాయ్ అగ్ర స్థానంలో ఉన్నాడు. వన్డే ర్యాంకింగ్స్ విషయానికి వస్తే గిల్ అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. బాబర్ అజామ్ రెండో ర్యాంకు లో ఉన్నాడు. ఇండియా నుంచి శ్రేయాస్ అయ్యర్ ఆరో స్థానంలో ఉన్నాడు. కివీస్ ఆటగాడు మిచెల్, శ్రీలంక కెప్టెన్ అసలంక, ఐర్లాండ్ హ్యారీ టెక్టర్ వరుసగా 3,4,5 ర్యాంక్ లలో నిలిచారు. ఇండియా నుంచి శ్రేయాస్ అయ్యర్ ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ర్యాంక్ లు టాప్–100 లో కూడా లేకపోవడం షాక్ కు గురి చేస్తోంది.

# ఫ్యాన్స్‌కు బిగ్ టెన్షన్: టాప్-100లో కూడా కనిపించని పేర్లు.. వన్డే ర్యాంకింగ్స్ నుంచి రోహిత్, కోహ్లీ ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో కనిపించకపోవడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఐసీసీ బుధవారం (ఆగస్టు 20) ప్రకటించిన లేటెస్ట్ వన్డే ర్యాంకింగ్స్ లో కోహ్లీ, రోహిత్ కనిపించలేదు. టాప్–100 లో కూడా వీరిద్దరూ లేకపోవడంతో అసలు ఏం జరిగిందో ఏం జరగబోతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. రోహిత్, కోహ్లీ కాకుండా మిగిలిన వారి స్థానాలు అలాగే ఉన్నాయి. ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు. గత వారం (ఆగస్టు 13) ప్రకటించిన ర్యాంకింగ్స్ లో రోకో జోడీకి వన్డేల్లో అత్యుత్తమ ర్యాంక్ లు లభించాయి.

రోహిత్ శర్మ రెండో ర్యాంక్ లో ఉంటే విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో నిలిచాడు. బాబర్ (751) ఇటీవలే కాలంలో విఫలం కావడంతో రోహిత్ (756) రెండో ర్యాంక్ కు చేరుకున్నాడు. తొలి స్థానంలో టీమిండియా ఓపెనర్ శుభమాన్ గిల్ (784) ఉన్నాడు. టాప్ –4 ఏకంగా ముగ్గురు టీమిండియా క్రికెటర్లు ఉండడంతో ఫ్యాన్స్ పండగ చేసుకున్నారు. అయితే ఒక్క వారానికే టాప్–5 లో ఉన్న వీరి ర్యాంక్ లు ఏమైయ్యాయో అర్థం కావడం లేదు. ఇది ఐసీసీ లోపమా లేకపోతే రోహిత్, కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ ఏమైనా ప్రకటించబోతున్నారానే విషయం తెలియాల్సి ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెగ్యులర్ గా వన్డే క్రికెట్ ఆడుతూనే ఉన్నారు. వీరిద్దరూ చివరిసారిగా 2025 ఫిబ్రవరిలో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడి అద్భుతంగా రాణించారు. అక్టోబర్ లో ఆస్ట్రేలియాపై జరగనున్న వన్డే సిరీస్ తో మరోసారి మైదానంలో కనిపించనున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపై గత కొంతకాలంగా వన్డే రిటైర్మెంట్ ప్రచారం జరుగుతోంది. వీరిద్దరి వన్డే కెరీర్ ఇక ముగిసిందని.. జట్టుకు వీరి అవసరం ఇక లేదని.. బీసీసీఐ యంగ్ ఇండియా వైపు అడుగులు వేస్తోందని వార్తలు వచ్చాయి. ఓ వైపు వీరిద్దరి ఫ్యాన్స్ వీరి కోసం ఎదురు చూస్తుంటే అంతలోనే వీరి ర్యాంక్ లు కనుమరుగవడం ఫ్యాన్స్ ను టెన్షన్ కు గురి చేస్తోంది. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విషయానికి వస్తే గిల్ అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. బాబర్ అజామ్ రెండో ర్యాంకు లో ఉన్నాడు. ఇండియా నుంచి శ్రేయాస్ అయ్యర్ ఆరో స్థానంలో ఉన్నాడు. కివీస్ ఆటగాడు మిచెల్, శ్రీలంక కెప్టెన్ అసలంక, ఐర్లాండ్ హ్యారీ టెక్టర్ వరుసగా 3,4,5 ర్యాంక్ లలో నిలిచారు.

# డార్లింగ్ 50 కోట్లిచ్చి పంచేయమన్నాడా!



చురుకైన వాణీ కపూర్ తన గ్లామర్‌తో ప్రజలను ఆశ్చర్యపరిచింది!



సినిమా ఫ్లాప్ అయితే చాలా మంది స్టార్ హీరోలు పారితోషికంలో మినహాయింపులిస్తుంటారు. కొంత మంది పూర్తి పారితోషికం తిరిగి నిర్మాతలకు చెల్లిస్తుంటారు. నిర్మాతలకు తిరిగి ఇవ్వాల్సిన పనిలేదు. కానీ నిర్మాత బాగుండాలంటే? అప్పుడప్పుడు హీరోలకు ఇలాంటి త్యాగాలు తప్పవు. సూపర్ స్టార్ కృష్ణ ను నిర్మాతల పాలిట దేవుడుగా చెబుతారు. సినిమా ఫ్లాప్ అయితే తీసుకున్న పారితోషికం మొత్తం తిరిగి చెల్లించిన ఏకైక నటుడిగా కృష్ణకు పేరుంది. ఇప్పటి జనరేషన్ హీరోలు కూడా కొంత మంది అలా చేస్తుంటారు. తాజాగా డార్లింగ్ ప్రభాస్ కూడా అలాంటి దాతృహృదయం గలవారని ఓ డిస్ట్రిబ్యూటర్ మాటల ద్వారా బయట పడింది. ప్రభాస్ హీరోగా రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన %-%రాధేశ్యామ్%-% భారీ అంచ నాల మధ్య విడుదలైన వాటిని అందుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో నిర్మాతలకు భారీ నష్టం వాటిల్లింది. ఆ సినిమాకు గాను ప్రభాస్ 100 కోట్ల వరకూ పారితోషికం తీసుకున్నారుట. దీంతో 50 కోట్లు నిర్మాతలకు తిరిగి ఇచ్చేసి ఆ డబ్బును డిస్ట్రిబ్యూటర్లకు పంచేయమని చెప్పారుట.

ఈ విషయాన్ని ఓ తమిళ డిస్ట్రిబ్యూటర్ చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మరి ఇందులో నిజమెంతో ఆ సినిమా నిర్మాతలు క్లారిటీ ఇవ్వాలి. %-%బాహుబలి%-% నుంచి ప్రభాస్ సినిమాలు పాన్ ఇండియా లో రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఆ సినిమాలన్నీ వందల కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హిట్ అయితే లాభాలు ఏ స్థాయిలో వస్తున్నాయో? ఫ్లాప్ అయితే నష్టాలు కూడా అదే స్థాయిలో ఉంటున్నాయి.

ఇటీవల రిలీజ్ అయిన ఓ రెండు అగ్ర హీరోల చిత్రాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా ఫలితాలు అనుకున్న విధంగా రాలేదు? అన్న టాక్ బలంగా వినిపిస్తుంది. అదే నిజమైతే నష్టాలు తప్పవు. లాంగ్ రన్ లో వాటి భవితవ్యం ఏంటి అన్నది తేలుతుంది. ఇక ప్రభాస్ నటిస్తోన్న %-%రాజాసాబ్%-, -%పౌజీ%-% చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే.



కృతి సనన్ ఫ్యాషన్ గాంభీర్యం మరియు టైమ్‌లెస్ స్టైల్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com